

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 21 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 197 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## టీడీపీ
# మాస్టర్ ప్లాన్




ఇక వైసీపీ పని అయిపోయినట్లే..
రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ కార్యకర్తలు లేని గ్రామం లేదు.. అలాంటి టీడీపీకి కార్యకర్తలే బలం
పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ కష్టంలోనూ కార్యకర్తలు తోడుగా నిలుస్తూ వస్తున్నారు
కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెట్టడానికి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.
పార్టీలో కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకువచ్చారు.

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఏర్పడ్డ పార్టీ తెలుగు దేశం అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ కార్యకర్తలు లేని గ్రామం లేదని అనటంలో అతిశయోక్తి లేదు. అలాంటి టీడీపీకి కార్యకర్తలే బలం. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ కష్టంలోనూ కార్యకర్తలు తోడుగా నిలుస్తూ వస్తున్నారు. అలాంటి కార్యకర్తలకు అండగా నిలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంకల్పించిన సంగతి తెలిసిందే. కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెట్టడానికి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారి బాగోగులు అడిగి తెలుసుకుని, సమస్యలు ఉంటే పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నారు. తెలుగు దేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతి పెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేతని మంత్రి నారా లోకేష్ అన్నారు. తర్వాతి కాలంలో అన్న మాటను నిలబెట్టుకుంటూ వారికి అండగా నిలవడానికి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా కార్యకర్తలతో భేటీ అవుతున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో సమావేశమవుతున్నారు. వారితో ఎక్కువ సమయం గడుపుతున్నారు. పార్టీలో కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకువచ్చారు. సీనియర్లను, జూనియర్లను సమానంగా గౌరవిస్తానని, పని చేసే వారిని ప్రోత్సహిస్తానని లోకేష్ వ్యాఖ్యానించారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని అండగా నిలబడాలని నాయకులను ఆదేశించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు లక్షల మంది పార్టీ కార్యకర్తలను వాలంటీర్లుగా మార్చి.. వారి జీవితాలను నిర్వీర్యం చేసింది. ప్రజల కంటే.. పార్టీ అభివృద్ధిపై ఎక్కువ దృష్టి - మిగతా 3లో


## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయికి వచ్చిందంటే..
# వారే కారణం



ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని
మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు అభినందనలు
ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి
గుర్తింపు లేని కులాలపైనే విస్తృతంగా చర్చలు జరిగాయి

ప్రజాజ్యోతి అమరావతి

ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయికి వచ్చిందంటే.. మంద కృష్ణ, సీఎం చంద్రబాబు నాయుడే కారణమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు లేని కులాలపైనే విస్తృతంగా చర్చలు జరిగాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రెల్లి - మిగతా 3లో



## మావోలకు గట్టి ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు
- ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాల స్వాధీనం

## దొంగల్లా సభకు వచ్చి సంతకాలు పెట్టి
# వెళుతున్నారు

ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోంది
ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదు
ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు



ప్రజాజ్యోతి అమరావతి:

ఏపీ అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ - మిగతా 3లో



## ఎయిర్ లైన్స్‌లో
# ఇండిగో హవా

- 5 లక్షల చేరువలో ఎయిర్ ట్రాఫిక్
- మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి.
- చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి
- సంపన్న దేశాల మాదిరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు

## తెలుగుదేశం పార్టీలో
# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

- జగన్ అలా చేయడం తీవ్రంగా బాధించింది
- త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు.
- 2019లో తనకు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు
- వైసీపీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశా
- 53 వేల ఓట్లతో ఓడిపోయిన వారికి ఇక్కడ ఇన్‌ఛార్జ్ ఇవ్వడం తనకు అర్థం కానీ విషయం



ప్రజాజ్యోతి చిలకలూరిపేట

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ప్రతిసారి తనకు మాట ఇచ్చి.. తర్వాత ఆ మాట నిలబెట్టుకోకపోవడం తనను తీవ్రంగా బాధించిందని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మర్రి రాజశేఖర్ విలేకర్లతో మాట్లాడుతూ.. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. 2019లో తనకు - మిగతా 3లో



## నక్సల్స్‌కు అమిత్‌షా
# వార్నింగ్

- లొంగిపోయేందుకు మావోయిస్టులకు కేంద్రం అవకాశం ఇస్తుంది
- కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది
- వచ్చేదాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తాం

# ఆటోమొబైల్ మార్కెట్‌ను శాసిస్తున్న భారత్

**ముంబై :** దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమలో మారుతీ సుజుకీ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ. ఇది ప్రధానంగా పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్లను విడుదల చేస్తుంది. ధర చాలా వరకు అందుబాటులో ఉంచడం దీని ప్రత్యేకత. అందుకే గత దశాబ్దాల కాలంగా కూడా మారుతీ అంటే ప్రజలకు ఎనలేని అభిమానం. కారు కొనాలని కోరిక ఉండి కొనలేక భాదపడుతున్న వారికీ మారుతీ తక్కువ ధరలోనే తన ప్రసిద్ధ మోడళ్లను అందిస్తూ సొంత కారు కలిగి ఉండాలనే కోరికను నెరవేర్చుతుంది. అమ్మకాల్లో ప్రతేడాది కూడా మొదటి స్థానంలో నిలవడం మారుతీకే చెందుతుంది. మార్కెట్లో చాలా కార్ల తయారీ కంపెనీలు ఉన్నప్పటికీ మారుతి సుజుకీ కార్లంటేనే మన దేశంలో చాలా మందికి ఇష్టం. సాధారణంగా ఏ రంగంలో అయినా పోటీ అనేది కామన్ గా ఉంటుంది. అయితే ఆటోమొబైల్ రంగంలో ఇది మరికాస్త ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి, ఆదాయం పొందడంలో ఎవరికీ వారు పోటీగానే ఉంటారు. ఆటోమొబైల్ రంగంలో ప్రధాన తయారీదారులుగా యూరోపియన్, అమెరికన్, జపనీస్, కొరియన్, చైనా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమలో అగ్ర స్థానంలో ఉన్న టాప్ కంపెనీలను గురించి తెలుసుకుందాం.



టయోటా : జపాన్లో అత్యధికంగా 40శాతం మార్కెట్ షేర్ తో టయోటా కార్లే ఉంటాయి. కిచిరో టయోడా 1937లో దీన్ని స్థాపించారు.ప్రస్తుతం మన ఇండియాలో మారుతి సుజుకీ భాగస్వామ్యంతో కార్లను విక్రయిస్తుంది.

మెర్సిడెస్ బెంజ్ : కాస్ట్లీ కార్లకు పెట్టింది పేరు మెర్సిడెస్ బెంజ్. జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్, గొట్టి లీబ్ డెయిమ్లర్ మెర్సిడెస్ బెంజ్ ను నెలకొల్పారు. 1926లో ఈ కంపెనీ ఉత్పత్తి చేసిన తొలికారు మార్కెట్లోకి వచ్చింది.

బుగాటి : లగ్జరీ కార్లను ఉత్పత్తి చేయడంతో దీనికి సాటి మరొకటి లేదు. 1909లో ఫ్రాన్స్కి చెందిన ఎట్టోర్ బుగాటి ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

బీఎండబ్ల్యూ : సెలబ్రిటీలు కోరుకునే కారు ఇది. కార్ల్ రాప్, గుస్తోవ్ ఓట్టో 1916లో జర్మనీలో బీఎండబ్ల్యూ కంపెనీనీ స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభంలో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లను తయారుచేసేది.

లంబోరిని : స్టేటస్ సింబల్ గా కార్లను వాడాలనుకునే వారు ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తుంటారు. లంబోర్గిని మెర్రుష్సియో 1963లో ఇటలీలో స్థాపించారు. లగ్జరీ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

రోల్స్ రాయ్స్ : 1906లో బ్రిటిష్కి చెందిన చార్లెస్ రోల్స్, హెన్రీ రాయ్స్ రూపొందించిన లగ్జరీ కార్ల కంపెనీ ఇది. వీరి పేర్ల మీదుగానే రోల్స్ రాయ్స్ అయ్యింది. ఈ కార్లు ధరకు తగ్గట్లే రాయల్ లుక్ ను కలిగి ఉంటాయి.

ఆడి : జర్మనీకి చెందిన ఆగస్ట్ హోర్స్ అనే వ్యక్తి 1909లో ఈ సంస్థను నెలకొల్పారు. ఫోక్స్ వాగన్ గ్రూప్ కు చెందిన సంస్థ ఇది.

టెస్లా : 2003లో మార్టిన్ ఎబహార్ట్, మార్క్ టార్పెన్నింగ్ కలిసి టెస్లాను స్థాపించారు. 2004లో ఎలాన్ మస్క్ టెస్లాలో పెట్టుబడిదారుడిగా చేరి 2008కి సీఈఓ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు టెస్లా మస్క్ సొంతం.

ల్యాండ్ రోవర్ : 1947లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ అనే వ్యక్తి బ్రిటన్లో ఈ కంపెనీని స్థాపించారు. తొలి కారు 1948లో మార్కెట్లోకి వచ్చింది. 2008లో టాటా ఈ సంస్థని కొనుగోలు చేసింది.

# ఎయిర్ లైన్స్‌లో ఇండిగో హవా

**ముంబై :** జీవితంలో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. కానీ విమాన ప్రయాణం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి చాలా మందికి అందనంత దూరంలో ఉంటుంది. మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇందుకోసం చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి. సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ దూసుకుపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఈ దశాబ్ధం చివరి నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు భారత విమానయాన రంగం కూడా గత పదేళ్ల కాలంలో బలమైన వృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారత్ అవతరించింది. పదేళ్ల కిందట 5వ స్థానంలో ఉన్న డొమెస్టిక్ ఎయిర్‌లైన్ మార్కెట్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకుంది.పదేళ్ల కిందట భారత్ దాదాపుగా ఎనిమిది మిలియన్ల సీట్లతో 5వ డొమెస్టిక్ ఎయిర్ లైన్ మార్కెట్‌గా ఉండేది. ఇండోనేషియా 4వ స్థానంలో, బ్రెజిల్ 3వ స్థానంలో ఉండేవి. అమెరికా, చైనాలు వరుసగా తొలి రెండుస్థానాలను ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అవతరించింది.బ్రెజిల్, ఇండోనేషియాలను దాటి ఏప్రిల్ 2024లో 15.6 మిలియన్ సీట్ల ఎయిర్‌లైన్ సామర్థ్యంలో మూడో స్థానానికి చేరినట్లు సంబంధిత శాఖ



చేరుకుంది. ప్రస్తుత విమానయాన మార్కెట్లో దేశీయ ఎయిర్ లైన్స్ సంస్థలు ఎంతెంత వాటా కలిగి ఉన్నాయో చూద్దాం. ఇండిగో 65.2శాతం, ఎయిర్ ఇండియా 25.7శాతం, అకాసా ఎయిర్ 4.7శాతం, స్పైస్ జెట్ 3.2శాతం, అలియన్స్ ఎయిర్ లైన్స్ 0.6శాతం, స్టార్ ఎయిర్ 0.4శాతం, ఫ్లై 91 0.1శాతం, ఇతర కంపెనీలు 0.1శాతంగా ఉన్నాయి.గత పదేళ్లో ఇండిగో దాని మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకుంది. 2014లో 32 శాతం కెపాసిటీ నుంచి నేడు అది 62శాతానికి పెరిగింది. మిగిలిన మార్కెట్ కేవలం 0.7 శాతం మాత్రమే వృద్ధి చెందింది. అయితే ఇండిగోలో దేశీయ సామర్థ్యం వృద్ధి రేటు వార్షికంగా 13.9 శాతంగా ఉందని వెల్లడించింది. గతేడాది నవంబర్ 19న ఒక్కరోజులోనే భారత్‌లో విమానయాన సంస్థలు 4,56,910 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాయి. కోవిడ్ తర్వాత ఇదే అత్యధిక సింగిల్ డే ఎయిర్ ట్రాఫిక్. గత పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

# 'కోర్టులోనే తేల్చుకుంటా'.. దిశ కేసుపై ఆదిత్య ఠాక్రే!

**ముంబై:** ఐదేళ్ల క్రితం చనిపోయిన నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశ సాలియన్ కేసులో ఊహించని మలుపు తిరిగింది. దిశ సాలియన్ ముంబైలోని ఓ భవనం నుంచి పడిపోవడంతో మరణించారు. పోలీసులు ప్రమాదవశాత్తూ సంభవించిన మరణంగా అప్పట్లో కేసు నమోదు చేశారు. తాజాగా శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, ఇతరులపై కేసు నమోదు చేయాలని దిశ తండ్రి సతీశ్ సాలియన్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెది ప్రమాదవ శాత్తూ జరిగిన మరణం కాదని, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి, హతమార్చారని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఆదిత్య ఠాక్రే స్పందించారు. న్యాయ స్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు.

**కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే**

దిశ సాలియన్ జూన్8,2020 ముంబైలోని మలాద్ అనే ప్రాంతానికి చెందిన అపార్ట్‌మెంట్ 14వ ఫ్లోర్ నుంచి కింద పడి చనిపోయారు. విచారణ చేపట్టిన పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్‌లో(ఏడీఆర్)ప్రమాదవశాత్తూ మరణించినట్లు కేసు నమోదు చేశారు. సరిగ్గా ఆ ఘటన జరిగిన ఆరురోజుల తర్వాత బాంద్రాలోని తన ఫ్లాట్‌లో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అనుమానాదాస్పద స్థితిలో మరణించారు.

**దిశ సాలియన్ తండ్రి సంచలన ఆరోపణలు**

దిశ సాలియన్, సుశాంత్ సింగ్ రోజుల వ్యవధిలో ఇద్దరూ అనుమానాస్పదంగా మరణించడంపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తూ పడి చనిపోయినట్లు తేల్చారు. పోలీసుల దర్యాప్తుపై దిశ తండ్రి సైతం సంతృప్తిని వ్యక్తం చేశారు. తమ కుమార్తె మరణంలో ఎలాంటి అనుమానం లేదని, కేసు దర్యాప్తుపై పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఐదేళ్ల తర్వాత దిశ సాలియన్ కేసు ఊహించని మలుపు తిరిగింది. గురువారం దిశ తండ్రి సతీష్ సాలియన్ సంచలన ఆరోపణలు చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**కింద పడితే ఒక్క దెబ్బకూడా తగల్లేదంట**

ఆ పిటిషన్‌లో జూన్ 8,2020లో దిశ తన ఇంట్లో పార్టీని ఏర్పాటు చేసిందని,ఆ పార్టీకి శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, అతని బాడీ గార్డ్లు, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియాలు పాల్గొన్నారని తెలిపారు. పార్టీలో తన కుమార్తె సామూహిక అత్యాచారానికి గురైందని, బలవంతంగా, క్రూరంగా లైంగిక వేధింపులకు గురైంది' అని ఆమె తండ్రి పిటిషన్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కిందపడి దిశ చనిపోయిందని చెబుతున్నప్పటికీ ఆమె శరీరంలో ఒక్క ఫ్రాక్చర్ కూడా లేదని పిటషన్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలంలో రక్తం లేదని అన్నారు.

**అటాప్సీ రిపోర్ట్‌పై అనుమానం**

కేసులో నిందితుల్ని రక్షించేందుకు రాజకీయ పలుకుబడితో దిశ అటాప్సీ రిపోర్ట్‌ను సైతం మార్చారని తెలిపారు. అందుకు ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలే నిదర్శనమన్నారు. నిందితుల్ని కేసు నుంచి భయటపడేసేందుకు రాజకీయ పలుకుబడితో పోలీస్ శాఖ దిశ ప్రమాదవశాత్తూ మరణించారని బలం చేకూరేలా అటాప్సీ రిపోర్ట్‌ను మార్చారని పిటిషన్‌లో వెల్లడించారు. అంతేకాదు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు నాశనం చేయడం, సీసీటీవీ పుటేజీలను మార్చడం, పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఎలాంటి అనాలసిస్ చేయకుండా హడావిడిగా దహన సంస్కారాలు చేశారని, పొలిటికల్ లీడర్ల ప్రోద్బలంతో పోలీసులు కేసును నీరు గార్చారని చెప్పారు.

**పిటిషన్‌లో సుశాంత్ గురించి ప్రస్తావిస్తూ**

దిశ సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో నటుడు సుంశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణాన్ని ప్రస్తావించారు. మరణించిన రోజే సుశాంత్ సింగ్ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించారు.కానీ తన కుమార్తె డెడ్ బాడీని 50 గంటలు, అంతకంటే ఎక్కువ సమయం తీసుకుని పోస్టు మార్టం నిర్వహించారు. పోస్టు మార్టం ఆలస్యం వెనక లైంగిక దాడి సాక్ష్యాల్ని ధ్వంసం చేయడం, ప్రధాన నిందితుడు ఆదిత్యా ఠాక్రేను రక్షించే ప్రయత్నం చేసినట్లు మరిన్ని ఆరోపణలు చేశారు.

**సీబీఐకి అప్పగించాలి**

కాబట్టి, తన కుమార్తె దిశా మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) స్వాధీనం చేసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు. అందుకు, 2023లో మానవ హక్కుల సంఘం నేత, సుప్రీం కోర్టు,హై కోర్టు లిటిగెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రషీద్ ఖాన్ పఠాన్ దాఖలు చేసిన మునుపటి పిటిషన్‌తో తాను దాఖలు చేసిన ఈ కొత్త పిటిషన్‌ను అనుసంధానించాలని అభ్యర్థించారు. దిశ మరణంపై ముంబై పోలీసు చీఫ్‌కి రషీద్ ఖాన్ పఠాన్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో దిశా మరణంలో నిందితులుగా ఉన్న వ్యక్తిలపై హత్యానేరం కింద అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఆ ఫిర్యాదును సైతం పరిగణలోకి తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. 2023లో మహారాష్ట్ర ప్రభుత్వం దిశ మరణంపై ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిట్ దర్యాప్తు అధికారులు దిశ సాయిలిన్ రిపోర్టు ఇంకా సమర్పించలేదు.

**అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం**

దిశ సాలియన్ తంత్రి సతీష్ సాలియన్ తన కుమార్తె మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఐదేళ్ల తర్వాత 228 పేజీల పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అనుమానం వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం దిశ మరణిస్తే.. ఇప్పుడే పిటిషన్ ఎందుకు దాఖలు చేశారని ప్రశ్నించారు. మొఘలు చక్రవర్తి ఔరంగజేబ్ సమాధిని తొలగించాలన్న వివాదం మహారాష్ట్రను కుదిపేస్తున్నది.

## మావోలకు గట్టి ఎదురుదెబ్బ




**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో గురువారం ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

## అసెంబ్లీలో ఏమిటిది అధ్యక్షా..



**పాట్నా, మార్చి 20:** బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల తన విపరీత ప్రవర్తనతో వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. తాజాగా మరోసారి బిహార్ సీఎం నితీష్ కుమార్ వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏమైందంటే.. బిహార్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతోన్నాయి. ఆ క్రమంలో గురువారం రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) సభ్యుడు సుగయ్ యాదవ్.. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సెల్ ఫోన్ చూస్తూ.. ప్రజా పంపిణి వ్యవస్థకు సంబంధించిన ప్రశ్నలను ఆయన అడుగుతున్నారు. సభలో సభ్యుడు సెల్ ఫోన్‌ను వినియోగించడాన్ని గమనించిన సీఎం నితీష్ కుమార్ ఆగ్రహం కట్టలు తెంచుకొంది. సభలో సభ్యుడు మొబైల్ వాడడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలోకి మొబైల్ తీసుకు రాకుడదనే నిబంధన ఉందని ఈ సందర్భంగా సీఎం నితీష్ కుమార్ గుర్తు చేశారు. సభలోకి సభ్యులు ఎవరు మొబైల్ తీసుకు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆయన కోరారు. గత పదేళ్లలో సెల్ ఫోన్ వాడకం బాగా పెరిగిందన్నారు. సెల్ ఫోన్ ఇలా వినియోగిస్తే.. భూమి త్వరలో నాశనం అవుతుందన్నారు. సభకు ఎవరైనా మొబైల్ తీసుకు వస్తే.. నిర్థాక్షణ్యంగా వాటిని బయట పడేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీఎం నితీష్ కుమార్ సూచించారు. ఇక ఈ అంశంపై ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ తన సోషల్ మీడియా ఎక్స్ ద్వారా స్పందించారు. మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల ప్రపంచం 10 సంవత్సరాల్లో నాశనం అవుతుందని సీఎం నితీష్ కుమార్ చెబుతున్నారన్నారు. అయితే పర్యావరణ పరి రక్షణ కోసం.. అసెంబ్లీని కాగిత రహితంగా ప్రభుత్వం మార్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు అడిగే ప్రశ్నలు.. వాటికి సమాధానాలు ఇవ్వాలంటే.. సెల్ ఫోన్ లేదా ట్యాబ్ వినియోగించాల్సి ఉందన్నారు. కానీ కంప్యూటర్ అంటే తెలియని బిహార్ సీఎం నితీష్ కుమార్‌కు.. సెల్ ఫోన్ సైతం సమస్యగా మారిందని వ్యంగ్యంగా అన్నారు. బిహార్‌కు టెక్నాలజీ వ్యతిరేకి, యువత, విద్యార్థులు, మహిళలకు వ్యతిరేకి అయిన సంప్రదాయవాది అయిన ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమని తేజస్వీ యాదవ్ అభివర్ణించారు. సీఎం నితీష్ కుమార్ వ్యాఖ్యలను తేజస్వీ యాదవ్ ఖండించారు.

## నక్సల్స్‌కు అమిత్‌షా వార్నింగ్



**ఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. లొంగిపోయేందుకు మావోయిస్టులకు కేంద్రం అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. వచ్చేడాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తామని పునరుద్ఘాటించారు. గురువారం, ఛత్తీస్ ఘడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 22మంది (అమిత్‌షా ట్వీట్ చేసే సమయానికి)మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై అమిత్‌షా ఎక్స్ వేదికగా స్పందించారు. 'నక్సల్ భారత్ ముక్త్ అభియాన్' భారత సైనికులు మరో విజయం సాధించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బిజాపుర్,కంఖేర్ రెండు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన కూంబింగ్‌లో 22మంది నక్సల్స్ మరణించారు. కేంద్రం నక్సల్స్ లొంగిపోయేందుకు అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే.. వారిపట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందని హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి లోపు నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్

**విజయవాడ :** విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు. విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది. విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది. విజయవాడలో ప్రధాన మార్గాలైన ఏలూరు రోడ్డు-బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి. గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళ్లు, తోపుడు బళ్లు ఉంటాయి. బీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కాలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్స్‌లు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు. ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారాలు ఉంటారు. ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి



అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు. బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది. నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువుల ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది. రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా బోద్దుం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్డుపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి. బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్డును పూర్తిగా ఆక్రమించి ఉండడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు. వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

# వైసీపీ గూటికి కాపు రామచంద్రారెడ్డి

**అనంతపురం :** వైసీపీలో నుంచి బయటకు వెళ్లిపోయే నాయకులు తప్పించి ఆ పార్టీలోకి కొత్తగా వచ్చే నేతలే కనిపించడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జుల కోసం ఆ పార్టీ వెతుక్కుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని వీడిన నేతలు తిరిగి రీ ఎంట్రీకి ప్రయత్నిస్తుండటం జగన్‌కు ఊరటగా మారిందంటున్నారు గతంలో ఎప్పుడు చూడని విపత్కర పరిస్థితులను వైసీపీ చూస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. 151 స్థానాల్లో ఘన విజయం సాధించిన ఆ పార్టీ , 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయింది. 175 అసెంబ్లీ స్థానాలకు గాను కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లను కైవసం చేసుకుంది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. 11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలయ్యాయి. వైసీపీ ఘోర ఓటమితో ఆ క్యాడర్ డీలా పడిపోయింది. మరోవైపు పార్టీకి కీలక నేతలంతా కూడా రాజీనామా చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన నేతలంతా కూడా రాజీనామా చేసి బయటకు వచ్చేస్తున్నారు. పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం ఇటీవలే పార్టీతో పాటు, తన రాజ్యసభ పదవికి సైతం



రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ నుంచి వెళ్లే వారు తప్పిస్తే.. పార్టీలోకి వచ్చే నేతలెవ్వరూ కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల ముందు పార్టీని వీడిన నేత , తిరిగి వైసీపీలోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఆ నేత మరెవరో కాదు.. సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి బీజేపీలో చేరారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు , తిరిగి టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి చేశారు. వైసీపీకి దూరమయ్యాక కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోవడం, అదే సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు కుదరడంతో ఆయన బీజేపీలోకి ఫిరాయించారు. గత ఎన్నికల్లో ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. టీడీపీ నుంచి కాల్వ శ్రీనివాసులు ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఓడిపోయిన తర్వాత మెట్టు గోవింద రెడ్డి పార్టీలో పెద్దగా యాక్టివ్‌గా లేరు. మెట్టు గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం పెద్దగా పాల్గొనడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఇదే సమయంలో కాపు రామచంద్రారెడ్డి సైతం తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఆయన తన సొంత గూటికి చేరుకోవాలని చూస్తున్నారని తెలుస్తోంది. జగన్‌తో తనకున్న సాన్నిహిత్యం కారణంగా ఆయన తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే జగన్ జిల్లాల పర్యటన సమయంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సజ్జలకు జగన్ వార్నింగ్

**విజయవాడ :** వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసీపీ కార్యకర్తలు అసలు జీర్ణించుకోవడం లేదు. అసలు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి. దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసీపీ పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసీపీ నేతల నుంచే



వినిపించాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసీపీ సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి వినిపించాయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు. అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్టు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్టు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు. పార్టీ ప్రజల్లోకి వెళ్లడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్టు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్టు సమాచారం.

## టీడీపీ మాస్టర్ ప్లాన్ ..

-మొదటిపేజీ తరువాయి

పెట్టి, సరైన పాలన అందించలేకపోయింది. వైసీపీ చేసిన తప్పుల్ని దృష్టిలో పెట్టుకుని తెలుగు దేశం పార్టీ ముందుకు సాగుతోంది. ఓ వైపు ప్రజా సంక్షేమంపై దృష్టి పెడుతూనే.. మరో వైపు కార్యకర్తల కోసం పని చేస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు వెళుతోంది. పార్టీకి బలమైన కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నిత్యం కృషి చేస్తోంది.

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయికి వచ్చిందంటే.. వారే కారణం

-మొదటిపేజీ తరువాయి

కులస్తులు అధిక శాతం ఉన్నారని గుర్తు చేశారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉన్నదన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2026లో జనగణన జరుగుతుందని తెలిపారు జనగణన తర్వాత జిల్లాల వారీగా కేటగిరీల విభజన ఉంటుందన్నారు. %ా, డి, జ, ఐ% కేటగిరీల కోసం 1996లో కమిటీ వేశామని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారమవుతోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. ఇక టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

## దొంగల్లా సభకు వచ్చి సంతకాలు పెట్టి వెళుతున్నారు..

-మొదటిపేజీ తరువాయి

అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, ముఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టీలో సంతకాలు చేసి సభకు రావడం లేదని వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశ్వరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్లు తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు.

## తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే విషయాన్ని బహిరంగంగా సభలో సైతం వైఎస్ జగన్ ప్రకటించారన్నారు. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా సైతం తాను పని చేశానన్నారు. అంతేకాదు.. వైసీపీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే 53 వేల ఓట్లతో ఓడిపోయిన వారికి ఇక్కడ ఇన్‌ఛార్జ్ ఇవ్వడం తనకు అర్థం కాని విషయమని ఆయన పేర్కొన్నారు. తనకు ఇన్‌ఛార్జ్ ఇస్తామని చెప్పి మళ్లీ గుంటూరులో ఓడిపోయిన వాళ్లను తీసుకు వచ్చి.. ఇక్కడ ఎందుకు ఇన్‌ఛార్జ్ ఇచ్చారో తనకు తెలియదన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అభిమానంతో నాడు తాను వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని మర్రి రాజశేఖర్ తెలిపారు. నాలుగు సంవత్సరాలు అధికారం వదులుకొని జగన్ కోసం పార్టీ మారిన తనను వైఎస్ జగన్ గుర్తించలేదన్నారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ బుధవారం రాజీనామా చేసిన విషయం విధితమే. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని మూట కట్టింది. ఈ ఎన్నికల్లో ఈ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. దీంతో వైసీపీలోని పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. ఆ క్రమంలో మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. అయితే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్‌ఆర్ ఆకస్మిక మరణం అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన కుమారుడు వైఎస్ జగన్ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరిట కొత్త పార్టీ స్థాపించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు అగ్రనేతలు.. జగన్ పార్టీలో చేరారు. అలా మర్రి రాజశేఖర్ సైతం ఆ పార్టీలో చేరారు. ఆ నాటి నుంచి ఆయన ఆ పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. కానీ ఆయనకు కేవలం ఎమ్మెల్సీ స్థానాన్ని మాత్రమే కేటాయించారు. అదీకాక.. గత ఎన్నికల్లో ఓటమి పాలైన మాజీ మంత్రి విడదల రజినీని మళ్లీ చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో మర్రి రాజశేఖర్.. వైసీపీకి రాజీనామా చేశారు. మరికొద్ది రోజుల్లో మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరనున్నారు.

## అమాత్యా... ఇంకా టైముందే...

**ఏలూరు :** ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా. నాగబాబును ఎమ్మెల్సీని చేసింది మంత్రి పదవి ఇవ్వడానికే అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కళ్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, నాగబాబుతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు. ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. అలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. జిబీపల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్సడ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది.

## సంపాదకీయం

# ఎవరికీ పట్టని అటవీ సంరక్షణ!

ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించబడుతుంది. 2012 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. అడవులలో పలు రకాలు ఉన్నాయి... రిజర్వు అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లును నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశువుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణత లో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్థానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్థానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మొదటి స్థానాన్ని రెండవ స్థానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్థానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్థానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొదటి స్థానంలో నికోబార్ రెండవ స్థానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మొదటి స్థానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్థానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మొదటి స్థానంలో పంజాబ్ రెండో స్థానంలో బీహార్ మూడో స్థానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మొదటి స్థానంలో ఢిల్లీ రెండవ స్థానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లును నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళుగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయో గించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి. వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవసరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం 24.12 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం. అంతరించి పోతున్న వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. అడవుల రక్షణ బాధ్యత అందరిది.

# కళారూపాలు అంతరించిపోతున్నాయా!



సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తికళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసిపోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించుకున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్నమైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజోగుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్యరూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్ధానికి చెందిన అశోకుని శిలాశాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించుకున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్య బొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డుతగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపైపడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగంతీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాట పర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలుబొమ్మలను ప్రదర్శిస్తారు. తోలుబొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించిపోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళారూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించుకోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

# తెలుగు తనానికి నిర్వచనం

అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహాకవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఠిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920 – 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఠిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరుచులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కావ్యాన్ని, 1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణం పోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో – గజారోహణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము. 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారముబీ 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏద్కెనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామంలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

# ఊపిరితిత్తులు హరిత వనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 బిలియన్ల గిరిజనులు తమ ఆహారం, ఆవాసం, శక్తి, ఔషధాలు, ఆదాయ వనరులు, జీవన భృతులకు అడ్మిషన్లు మాత ఒడిన జీవితాలను గడుపుతున్నారు. దాదాపు 80 శాతం జీవవైవిధ్య పరిరక్షణ అడవులతోనే సుసాధ్యం అవుతున్నది. అడవులతో మానవాళికి కలప, వంట చెరుకు, పేపర్, ఫర్నీచర్, ఔషధాలు, జిగురు, ఆహారం, పూలు/పండ్లు/కాయలు/మొగ్గలు, శుద్ధ జలం, పశుగ్రాసం, పీచు పదార్థాలు, నూనెలు లాంటి అనేక ఉత్పత్తులు ఉచితంగా, సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి. అడవుల పరోక్ష ప్రయోజనాల్లో వానలు కురవడం, భూతాపం అదుపులో ఉండడం, కరువు నివారణ, జీవవైవిరుధ్యం సంరక్షించబడడం, నేల నాణ్యత పెరగడం, నేల కోత అరికట్టబడడం, వరదలను అదుపు చేయడం, గాలి శుద్ధి చేయబడడం, కార్బన్‌ను తొలగించడం, వాతావరణ సానుకూల మార్పులు జరగడం లాంటి పలు అంశాలు ఉన్నాయి. స్వార్థపూరిత, అనాలోచిత, అజ్ఞాన మానవ ప్రమేయాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తరుగుతోంది. ప్రతి ఏట దాదాపు 13 హెక్టార్ల అడవులు కోతకు గురి అవుతున్నాయి. భూగోళదళంపై దాదాపు 30 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలి. పోడు సాగు, కలప స్మగ్లింగ్ లాంటివి కూడా అటవీ విస్తీర్ణం తగ్గడానికి కారణం అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేటికి దాదాపు సగానికి పైగా అడవులను ప్రపంచం కోల్పోవడంతో నేడు విపరీతమైన ప్రతికూల వాతావరణ మార్పులను చవిచూస్తున్నాం. భూమాత ఊపిరితిత్తులు, కార్బన్ శోషణ కేంద్రాలుగా అమూల్య సేవలను అందిస్తున్న అడవుల పరిరక్షణ ఉద్యమాలకు ఊపిరి పోయడానికి ఐరాస ప్రతి ఏట 21 మార్చిన "అంతర్జాతీయ అడవుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫారెస్ట్రీ)"ని పాటించారని 2013లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2025 అంతర్జాతీయ అడవుల దినోత్సవ ఇతివృత్తంగా "అడవులు – ఆహారం (ఫారెస్ట్స్ అండ్ ఫుడ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

# పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 1 కి గెజిటెడ్ హెూదాకల్పించాలని కమీషనర్ కు వినతి పత్రం అందించిన పంచాయతీ కార్యదర్శులు.





**సానుకూలంగా స్పందించిన కమిషనర్.**

**భీమవరం, మార్చి 20 ప్రజాజ్యోతి బ్యూరో :** పశ్చిమగోదావరి జిల్లా యూనియన్ తరుపున కమిషనర్ వారిని,డిప్యూటీ కమిషనర్ వారిని కలిసి మన కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు సమగ్ర పుస్తకం రూపంలో జిల్లా పాలానే మన సంఘం యొక్క డైరీ నీ గౌరవ కమిషనర్, మరియు డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం రూపంలో పశ్చిమగోదావరి జిల్లా పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు పాల శారద శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు దొంగ సత్యనారాయణ, ట్రజరర్ సుంకర వెంకటేష్, పంచాయితీ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు కలసి గురువారం అంద జేశారు. ఈ మేరకు సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.పంచాయితీ కార్యదర్శి పేరు ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా మార్పు చేయాలని, పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 1 కి గెజిటెడ్ హెూదా కల్పించడం కోసం, సచివాలయం మల్టీ ఫంక్షనరీ నుండి మినహాయింపు చేయాలని, సొంత మండలంలో పోస్టింగ్స్ ఇవ్వడం గురించి,గ్రేడ్ లా కుదింపు చేయాలని, గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 5 వరకు పదోన్నతులు కల్పించుట గురించి, పంచాయితీ రాజ్ దినోత్సవం రోజు పండుగలా నిర్వహించడం గురించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్, పీ జీ ఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ ఇబ్బందులు తెలియజేయడం జరిగినట్లు తెలిపారు.సచివాలయం సర్వేలు ఒత్తిడి నుండి మినహాయించి పంచాయితీ పనులు పై దృష్టి సారించడం గురించి,పారిశుద్ధ్య నిర్వహణ పై తగిన సిబ్బంది నీ కేటాయించి ప్రభుత్వం నుండి జీతాలు చెల్లించడం తో పాటు 21 అంశాలు పై వినతిపత్రం అందించడం జరిగింది అని తెలిపారు.కచ్చితంగా చదివి సాధ్యమైనంత వరకు అన్ని పరిష్కరిస్తము అని గౌరవ కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్ హామి ఇచ్చియున్నారు అని పశ్చిమగోదావరి జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాల శారద శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు దొంగ సత్యనారాయణ, ట్రజరర్ సుంకర వెంకటేష్, పంచాయితీ కార్యదర్శులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం పట్ల గుంతకల్లు నియోజకవర్గం ఎం ఈ ఎఫ్ హర్షం





గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి):ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలోను మరియు శాసనమండలి లోనూ ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) గుంతకల్లు నియోజక వర్గం నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లు పోరాడి సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మాదిగ దండాలు ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళి అర్పించారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చే విధంగా కేంద్రం తరపున అఫిడవిట్ దాఖలు చేసి సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి, గురువారం రోజున అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ ఉప కులాల జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్ర యూనిట్ గా వర్గీకరించడంతో ఎస్సీ - ఏ గ్రూపుకు 1 శాతం, ఎస్సీ - %దీ% గ్రూపుకు 6.5 శాతం, ఎస్సీ - %జ% గ్రూపుకు 7.5 శాతం ప్రకారంగా అవకాశాలు వస్తాయి.ఈ మేరకు ఎస్సీల్లోని అన్ని ఉపకులాలకు సమన్యా యం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో 2026 జనాభా లెక్కల ఆధారంగా జిల్లా యూనిట్ వర్గీకరణ కూడా చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ జి రామాంజనేయులు, గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షులు వై.రామదాసు, పట్టణ అధ్యక్షులు మణి భూషణ్,ప్రధాన కార్యదర్శి మోహన్,ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జ్ నరసింహులు మాదిగ,కసాపురం గౌరవ అధ్యక్షులు బాలాంజనేయు లు మాదిగ, గుంతకల్లు మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, కసాపురం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోహన్ మాదిగ, ఎల్ఆర్ఎస్ రైల్వే బ్రాంచ్ ప్రెసిడెంట్ జి ఎం వి.రమణ, లోకో పైలట్, జె.సి.యస్. బాబు, సీనియర్ షుంటర్, ఉపాధ్యాయులు ఉదయ భాస్కర్, ఎల్లన్న,రాజ్ కుమార్,సత్య, హనుమంతు, రమేష్,లైన్మెన్ రామాంజనే యులు,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మంజునాథ్, జింకల.వేణుగోపాల్, జింకల. సరస్వతి,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నవ చేతన నూతన విద్యపై శిక్షణ





**పిల్లల సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేయాలి**

**ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ ఎస్ అనురాధ**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** 6 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ ఉన్న పిల్లల సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ ఎస్ అనురాధ తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో పోషన్ భి పడాయి భి అనే కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని గుర్తించి వారికి పౌష్టికరమైన ఆహారం అందించడం , నవ చేతన నూతన విద్య తదితర అంశాలపై శిక్షణ అందించి ఆక్టివిటీస్ చేయించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ పి. ఓ అనురాధ మాట్లాడుతూ పోషణ భి పడాయి భి అనేది పిల్లలకు సమగ్రమైన ,నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడం ,వారి అభివృద్ధి కొరకు తగిన బోధనా పద్ధతులను అవలంభించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ 15 లక్షల వ్యయంతో రోడ్డు మరమ్మతులు.



**పోడూరు, మార్చి 20, ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కల గ్రామం నుండి వీరవాసరం మడుగు పోలవరం గ్రామం వరకు రహదారి మరమ్మత్తుల పనులుప్రారంభపనులనుమండలఅధ్యక్షులుగొట్టుముక్కలసూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో రూ 15లక్షల వ్యయంతో రహదారి మరమ్మతుల పనులు గురువారం ప్రారంభించారు . గత ఐదు సంవత్సరాల కాలంలో రహదారి నిర్మాణాలు లేదా కనీసం మరమ్మతులు కూడా నోచుకోక ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారని ఆయన ఏద్దేవేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రజలు రవాణా కష్టాలను తొలగిస్తుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్య సంవత్సరం నుండి ఉపాధితో కూడిన నూతన కోర్సు ప్రారంభం



**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో రాబోవు విద్యా సంవత్సరం 2025-26 నుండి డిగ్రీ స్థాయిలో ఆయా కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో, డైరెక్టర్, ఉన్నత విద్యాశాఖ, మంగళ గిరి, విజయవాడ, వారు నూతన కోర్సును ప్రవేశ పెట్టడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఇరువురి సభ్యుల బృందం నగేష్ బాబు మరియు రాజా హర్ష కళాశాలలో పర్యటించి ప్రిన్సిపాల్ డాఎం ఎ.లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రవిశంకర్ శర్మ, అకడమిక్ కోఆర్డినేటర్ యస్ పావని, %×ూూాజ% కోఆర్డినేటర్ యస్ జ్రహుల్లా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ నాగరాజు మరియు ఇతర సినియర్ ఆధ్యాపక ' బృందంతో చర్చించడం జరిగింది. అప్రెంటిస్ తో కూడిన డిగ్రీ ప్రోగ్రాం (ఏ ఈ డి పి)కోర్సులను ప్రవేశపెట్టడా నికి అన్ని అర్హతలు వసతులు గల కళాశాలగా గుర్తించి ఉన్నత విద్యాశాఖ వారు శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ డిగ్రీ కోర్సులో భాగంగా సిఆర్ఐఎస్పి సంస్థ ఇతర సంస్థలతో పరస్పర సహకారంతో విద్యార్థులకు నైపుణ్య నైపుణ్యాభివృద్ధి నేర్పించడం జరుగుతుంది. చివరి సంవత్సరంలో విద్యార్థులకు నిర్దేశిత స్టైఫండ్ తొ కూడిన శిక్షణ ఇవ్వడమే కాక కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తప్పనిసరిగా పేరుపొందిన సంస్థలలో ఉద్యోగాలను కల్పించడం కూడా జరుగుతుంది.ఈ విధమైన ఉద్యోగార్హత, నైపుణ అభివృద్ధితో కూడిన నూతన కోర్సులు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఆచంటి విజయ్ కుమార్ సేవలు మరువలేనివి

**మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** యంగ్ స్టార్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు ఆచంటి విజయ్ కుమార్ సేవలు మరువలేనివి అని మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు అన్నారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక పైడితల్లి ఆలయ ప్రాంగణం సమీపంలో గురువారం నాడు ఆచంటి విజయ్ కుమార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు భాషా ఆనంద్ మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి,ప్రస్తుత నిర్వహణ అధ్యక్షులు పాలి శెట్టి సూర్య ప్రకాష్ పూల దండ వేసి నివాళులు అర్పించారు. అనంతర పట్నాన రాజా రావు మాట్లాడుతూ యంగ్ స్టార్ యూత్ క్లబ్ స్థాపనలో , పైడి తల్లి ఆలయ అభివృద్ధికి ,ఆలయ పునః నిర్మాణాల ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అట్ల చంద్రశేఖర్ , వడగా సూర్యా రావు , కోరుకొండ విజయ్ కుమార్ ,ఎచ్చిన గోపాల రావు , బొడ్డేపల్లి జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి) :** గుంతకల్లు మండలంలోని పాత కొత్త చెరువు గ్రామంలో నివాసం ఉండే చాకలి శివన్న భార్య చాకలి పార్వతమ్మ 5 రోజుల కిందట అనారోగ్యం కారణం తో స్వర్గస్తులు అయినారు.ఈ వృద్ధ దంపతులకు సంతానం లేకపోవడం,కటిక పేదవారు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని గ్రామ పెద్దలు గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామిని ఆశ్రయించగా శివన్నకి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతుల ప్రారంభం


**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్...రవి**



ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను రక్షిదాం కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం మండలంలోని బూరుపూడి గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలలో గురువారం అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. పోషణ బి పడాల బి అనే కార్యక్రమంలో భాగంగా నవచేతన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు వీరవరం బూరుపూడి సెక్టార్ పరిధిలోగల అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎల్ ఎం టి సభ్యులైన పి బూసమ్మ కరీ మునిసా అన్నారు. వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఏర్పాటు చేయడం జరిగిందనారు. తల్లులకు గర్భిణి స్త్రీలకు బాలింతలకు పోషణ ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహనా కల్పించారు. పోషణ పిల్లల అభివృద్ధిపై బలోపేతం చేయడానికి కృషి చేయాలి అన్నారు ప్రీస్కూల్ బలోపేతానికి అంగన్వాడీ టీచర్స్ అంత కృషి చేయాలన్నారు

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి..






**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్... రవి** కిర్లంపూడి మండలం బిజెపి నూతన అధ్యక్షుడు,శరకణం రాజబాబు. కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి20:కిర్లంపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శరకణం రాజబాబు అన్నారు.కిర్లంపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శరకణం రాజబాబు అన్నారు.గురువారం మండల కేంద్రమైన కిర్లంపూడి ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పలువురు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో రాజబాబుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.కిర్లంపూడి మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు యడాలి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు తమపై ఎంతో నమ్మకం ఉంచి కిర్లంపూడి మండలానికి అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా, జగ్గంపేట నియోజకవర్గంలో కిర్లంపూడి మండలాన్ని భారతీయ జనతా పార్టీని అగ్రస్థానంలో నిలబడతానని రాజబాబు అన్నారు.జగ్గంపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు.ఆయన పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. భారతీయ జనతా పార్టీలో పార్టీకి సేవ చేసిన వారికి పదవులు తనంతట అవే వరిస్తాయి అనడానికి శరకం రాజబాబు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, మట్టా మంగరాజు,బిజెపి నాయకులు కంతా కాశీ విశ్వనాథం, దొడ్డా అప్పారావు, బాలిన వెంకటేశ్వరరావు, జ్యోతుల దుర్గాప్రసాద్, బుద్ధ సత్యనారాయణ, కోనేటి శ్రీనివాసరావు,పసుపులేటి సత్తిబాబు, ఆడారి రామచంద్రరావు, బొడ్డేటి బాబురావు, కాళింగి రాఘవమ్మ, విశ్రాంతి నీటిపారుదల శాఖ ఉద్యోగి పెంటకోట మూర్తి,దాడి ఉమామహేశ్వరరావు, దాడి పెద్ద బుజ్జి, జనసేన నాయకులు గంధం ప్రభాకర్,పలువురు నాయకులు బిజెపి నాయకులతో పాటు రాజబాబు సన్నిహితులు పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ వెంటే ఉంటాం మీతోనే ఉంటాం
# ముద్రగడను కలిసిన వైసీపీ నాయకులు





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కలిసి మీ తోనే.. ఉంటాం మీ వెంటే ఉంటాం అని వైసీపీ కార్యకర్తలు గిరిబాబుకు హామీ ఇచ్చారు. ఏలేశ్వరం పట్టణానికి చెందిన కౌన్సిలర్లు సుంకర హైమావతి రాంబాబు, సామంతుల హైమావతి సూర్య కుమార్ లు గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యకర్తలను నాయకులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా నేను మీకు తోడుగా ఉంటానని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేద్దామని గిరిబాబు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీరందరూ గతంలో ఎంతో కష్టపడి పని చేశారని పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని మీకు పార్టీ అండగా ఉంటుందని నేనెప్పుడూ మీ అందరికీ తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. గిరిబాబును భద్రవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేసి త్వరలోనే గ్రామంలో వైసిపి ఆత్మీయక కలయిక ఏర్పాటు చేస్తామని గిరిబాబుకు నాయకులు తెలియజేశారు

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన
# ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**బద్వేల్ మార్చి 20 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఈరోజు బద్వేలు మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబక్ష్ గారి ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యవసర వస్తువులు మరియు బియ్యం తదితర సామగ్రిని ఉచితంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారి చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్టలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసవ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజు ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండగ రంజాన్ అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్క్ కమిటీ అధ్యక్షులు. షేక్ అల్లా బకాష్, షేక్ మహబూబ్ బాషా. సరిటాల మౌలాలి 14వ వార్డు ఇన్చార్జ్ .మాస్ కమిటీ సెక్రెటరీ షేక్ షఫీ. బద్వేల్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా. ఏవన్ సప్లయర్స్ షేక్ ఇంతియాజ్. షేక్ బావాజీ. షేక్ షరీఫ్ ఉమా ట్రావెల్స్, మండల కన్వీనర్ సి. భాష, ఎంపీటీసీలు ఇషాక్, ముత్తుజ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పాదిలి మస్తాన్. (మనీ) వార్డు మెంబర్,హుస్సేన్ పీరా, భాష, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు కు విశేష స్పందన

**కాన్సర్ పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి**

**పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**






**రణస్థలం,ప్రజా జ్యోతి న్యూస్ :** రణస్థలం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు చొరవతో రాష్ట్రం లోనే మొదటి సారి అత్యంత అరుదుగా నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది . పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు తరలివచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట భానోజీ నాయుడు మాట్లాడుతూ మారుతున్న జీవన శైలిలో క్యాన్సర్ మహమ్మారి మహిళలను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందన్నారు. పంచాయతీ పరిధిలో ఏ మహిళ కూడా క్యాన్సర్ బారిన పడకూడదని ,అత్యంత ఖరీదైన ఒంకలజిస్ట్ కన్సల్టెన్సీ, మెమోగ్రాఫి, ఆల్ట్రాసౌండ్, పాప్స్మియర్, చేస్ట్ ఎక్సారే వంటి పరీక్షలు జేమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలిశెట్టి సూర్యనారాయణ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు, జేమ్స్ హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ , సింహాచలం ,రాంబాబు , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , మాజీ సర్పంచ్ మహదాసు రమణయ్య , ప్రదీప్ , వార్డ్ నెంబర్ లక్ష్మీ నాయుడు, సీతారాం వెంకట్రావు, గొర్ల రమణ, పులివెందుల శంకర్ అన్న నాయుడు ,యువత మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన లో పేదవారికి అండగా ఉంటానని అన్నారు



**ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్.. వీరబాబు** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బల్ల బాబి భార్య నూకరత్నం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం చేసి మెరుగైన వైద్యం గురించి డాక్టర్స్ ను సంప్రదించిన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమానికి కోలా తాతబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు ,కోన బాబ్జి ,జువ్వల దొరబాబు ,దాడి పుత్రయ్య , పెండ్యాల అబ్బులు తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం సద్వినియోగం చేసుకోండి. ఆర్డీవో చంద్రమోహన్




**బద్వేల్ మార్చి 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈరోజు బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతం కాబడిన ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, 2025 పైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినదన్నారు. సదరు తెలుపబడిన ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం 23 టీంలు ఏర్పాటు చేశామన్నారు. బద్వేల్ మునిసిపల్ కమీషనర్, గోపవరం. బద్వేల్. తహశీల్దార్ లను సూపర్వైజింగ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. క్రమబద్ధీఇళ్లకరణ పథకం, 2025 ఐవజూఖతీఎవత్ ఝవం%:29 -01-2025) ను అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశానికి మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి. బద్వేల్ తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, గోపవరం %=ాణు% సత్యమూర్తి. బద్వేల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ .వార్డ్ రెవెన్యూ సెక్రటరీలు ప్లానింగ్ సెక్రటరీలు హాజరయ్యారు.

## మహానగరానికి మంచినీటి గండం...

**హైదరాబాద్ :** విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది.

# రైల్వే రేక్ రావడం ప్రజలకు ఎంత ఉపయోగం

జిల్లా కలెక్టర్ వెంకట మురళి హర్షం..
మారనున్నజిల్లా రూపురేఖలు..
ఎగుమతులు దిగుమతులు ఇక్కడ నుంచే..
కొత్త రైల్వే రేక్ రాకతో రైతులకు తగ్గనున్న రవాణా ఖర్చులు..
స్టేషన్కు వచ్చిన రైలుకు జెండా ఊపి ప్రారంభించిన కలెక్ట,ర్ ఎమ్మెల్యే..







**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాకు రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగ పడు తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేకె రావడంతో జిల్లా రూపురేఖలు మార తాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయని అన్నారు. గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని అన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగు తుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేక్ ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ కు వచ్చిన ట్రైన్ ను జెండా ఊపి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సౌర్య ప్రసాద్ చీఫ్ టికెట్ బుకింగ్ అధికారి ఆర్ శ్రీవిద్య బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస రావు, శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వడగాల్పులపై ముందస్తు చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి.
ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలి..
అవసరమైతే తప్ప ఎండలో తిరగకూడదు..
ప్రతి మండల కేంద్రంలో చలివేంద్రాల ఏర్పాటు చేయాలి..
ఆసుపత్రులలో ఓ ఆర్ ఎస్, ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలి..
అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం..





**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులపై మందస్తుగా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వడగాడ్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల లోపు ఎవరు ఎండలో తిరగవద్దు అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం మండలం
# పెద్ద గూడెం గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

స్టోరేజ్ ట్యాంకులను తప్పని సరిగా క్లోరినేషన్ చేయ్యాలి..
ఎప్పటికప్పుడు నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపాలి..
గ్రామంలో డయేరియా కేసులు పూర్తిగా అదుపు..
వడగాడ్పుల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు తనిఖీలు చేపట్టాలి..
– కలెక్టర్ పి ప్రశాంతి..



**గోపాలపురం, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గోపాలపురం మండలం పెద్దగూడెం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి అక్కడ ఆర్డబ్ల్యూఎస్ ద్వారా గ్రామపంచాయతీలో తాగునీటి సరఫరా చేస్తున్న వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, రానున్న రోజుల్లో వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ప్రజలకు శుద్ధిచేసిన త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఈ గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడం నేపథ్యంలో ఎటువంటి నిర్లిప్తతకి అవకాశం లేకుండా శుద్ధి చేసిన త్రాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ఇక్కడ సేకరించిన నీటి నమూనాలు ల్యాబ్ పంపించి పరీక్షించడం జరిగిందన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ చేయడం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు నిరంతర ప్రజలకూ అందించడం సాధ్యం అవుతుందని తెలిపారు. స్టోరేజ్ ట్యాంకుల పై మూతలు ఉంచడం, నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షించడం జరగాలని, గ్రామంలో శానిటేషన్ తీరును మరింత మెరుగైన రీతిలో నిర్వహించడం తో పాటు గ్రామస్థులకు అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. ప్రస్తుతం గ్రామం లో డయేరియా పూర్తి అదుపులో ఉందన్నారు. వేసవి దృష్ట్యా కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా ఉండాలనీ, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకి వెళ్లడం, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలనీ ఆదేశించారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ టి రాజీవ్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి టీవీ అజయ్ బాబు, ఏ ఈ బంగారయ్య, గ్రామ కార్యదర్శి వి అనురాధ పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు..




**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో తయారు చేయవలసిన ప్రగతి నివేదికలపై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ అనుబంధ రంగాలలో మరియు పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూలమైన వాతావరణంఉందని సుదీర్ఘమైన 103 కిలోమీటర్ల సముద్ర తీరంఉందని దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో మత్స్య సంపదకు ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయని పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్ట అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల మరమ్మత్తులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత త్రాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్.ఇ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వ రరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, జిల్లా మత్స్యశాఖఅధికారి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ షాప్ దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్..




**కైకలూరు, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కైకలూరు గ్రామంలోని గోల్డ్ షాప్ సెంటర్ వద్ద మహాలక్ష్మి ఫైనాన్స్ షాప్కు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఈనెల 13వ తేదీ వచ్చి బంగారు బ్రాస్లెట్ను తాకట్టు పెట్టి షాప్ ఓనర్ మేంట దీలిప్ వద్ద నుండి 90,000 రూపాయలు నగదు తీసుకున్నారు. అదేవిధంగా కార్తికేయ ఫైనాన్స్ షాప్లో కూడా బంగారం తాకట్టు పెట్టే ప్రయత్నం చేయగా, షాప్ ఓనర్ శివ వరప్రసాద్కు అనుమానం వచ్చి ప్రశ్నించగా, నిందితులు బటన్ చాకు చూపించి బెదిరించి 1,50,000 రూపాయల నగదు దోచుకుని పరారయ్యారు.ఈ ఘటనపై ఫైనాన్స్ షాప్ యజమాని మేంట దీలిప్ కుమార్ ఫిర్యాదు మేరకు, కైకలూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో కైకలూరు టౌన్ సీఐ పి. కృష్ణ ఆదేశాల మేరకు, ఎస్సై డీ. వెంకట్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం గురువారం కైకలూరు గ్రామంలోని కోరుకోల్లు రోడ్డు హిందూ స్మశాన వాటిక సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం కేసు బయటపడింది. ఈ కేసులో నెల్లూరు జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావు, చంద్రమోహన్, విజయనగరం జిల్లాకు చెందిన మణికంఠ లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 88,000 రూపాయల నగదు, నఖిలి బంగారపు 4 చైన్లు, 4 బ్రాస్లెట్లు, 3 మొబైల్ ఫోన్లు నేరానికి ఉపయోగించిన చాకు,ఎరుపు రంగు సుజుకి బ్రీజా కారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఈనెల 22న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల..

సమీక్షా సమావేశం జయప్రదం చేయాలి..
ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్ధూ మాదిగ విజ్ఞప్తి..



**జంగారెడ్డిగూడెం, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరులోని ఇజ్రాయిల్ పేట కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మరియు పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ విస్సంపల్లి సిద్దు మాదిగ తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు ముమ్మిడివరపు సుబ్బారావు మాదిగ,తూర్పు కోస్తా జిల్లాల ఇంచార్జ్ పేరెల్లి ఎలిసా మాదిగ ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని సిద్దు మాదిగ తెలిపారు. కాబట్టి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల మండల, జిల్లా, రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని సిద్దు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# మహిళలు, బాలికల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత..





జిల్లా ఎస్పీ బిందు మాధవ్..

పోలీస్ స్టేషన్ కి వచ్చే వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలి..

ప్రతి ఫిర్యాదుకి తప్పనిసరి గా రసీదు.

శక్తి యాప్ డౌన్లోడ్ కు చర్యలు..

వేసవిలో రాత్రిపూట గస్తీలు ముమ్మరం..

పెండింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం..

**కాకినాడ, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీస్ స్టేషన్కు వచ్చే మహిళలు బాలికల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో గురువారం ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడి, ఫిర్యాదులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన " శక్తి" యాప్ ను మహిళలు, బాలికల ఫోన్ లలో డౌన్లోడ్ చేయించాలని, మహిళలు, బాలికల రక్షణ మరియు భద్రత కోసం ఉన్న అన్ని హెల్ప్ లైన్ నంబర్లను బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాలని ఎస్పీ ఆదేశించారు. వేసవి దృష్ట్యా రాత్రి గస్తీలు పెంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశానికి ఏపీఎస్పీ బెటాలియన్స్ ఐ జి పి శ్రీమతి బి. రాజకుమారి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా పాల్గొన్నారు. నేర సమీక్ష సమావేశం క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టం (సి సి టి ఎన్ ఎస్) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నా కేసులను దర్యాప్తు త్వరగతిన పూర్తి చేయాలని, దీనికోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలన్నారు. సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను చేదించినట్లయితే వారికి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం బహుకరించే ఏబిసిడి అవార్డు కు నామినేట్ చేసి పంపిస్తామని తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలోను చైన్ స్నాచింగ్ జరిగేందుకు వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, చైన్ స్నాచింగ్ కి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్స్ సంబంధించి రికార్డులు అన్ని ఇప్పటి వరకు లభించిన ఆధారాలతో అన్ని రికార్డుల లో పొందుపరచాలని తెలిపారు. హై స్కూల్స్, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాల లో మహిళలు, బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు.విద్యార్థులందరికీ గుడ్ టచ్-బాడ్ టచ్, మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు వినియోగంపై "డ్రగ్స్ వద్దు బ్రో" వంటి అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లో స్టేషన్ పరిధి శివారా ప్రాంతాలు అన్ని సీసీ కెమెరాలు నిఘా పర్యవేక్షణలో ఉండాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చి, వెళ్లేవాళ్లు తెలుస్తుందన్నారు.కాకినాడ జిల్లా లో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు దర్యాప్తు గురించి పోలీస్ స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించి రికార్డు లు పరిశీలించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, రహదారులపై వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు, ముఖ్య కూడళ్లలో బ్లాక్ స్పాట్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఏలేశ్వరంలో బంగారం షాప్ చోరి కేసును చేదించిన అధికారులకు, గొల్లపాలెం పోలీస్ స్టేషన్ లో అక్రమంగా తుపాకులతో సంచారిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన అధికారులకు ఎస్పీ ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందజేశారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస రావు, ట్రైనీ ఏ ఎస్ పి కుమారి సుస్మిత , కాకినాడ ఎస్.డి.పి.ఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్.డి.పి.ఓ శ్రీ హరి రాజు,ట్రైనీ డి.ఎస్.పి కుమారి జీవన, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు, డి సి ఆర్ బి, డి టిఆర్బి, ఐటీ కోర్ జిల్లా లోని సిఐలు మరియు ఎస్సై లు హాజరయ్యారు.

# కోకో గింజలు కొనుగోలు సమస్యను పరిష్కరించాలి





కోకో రైతుల రాష్ట్ర సదస్సులో రైతుల డిమాండ్..

పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతర..

కంపెనీల మోసాలతో నష్టాల్లో కోకో రైతులు..

రాష్ట్ర ప్రభుత్వం కోకో రైతులను ఆదుకోవాలి..

అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర ఇవ్వాలి..

విదేశీ కోకో గింజల దిగుమతులు తక్షణం నిలుపుదల చేయాలి..

విజయరాయిలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు లో రైతుల డిమాండ్..

**పెదవేగి, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కోకో రైతుల రాష్ట్ర సదస్సు హెచ్చరించింది. కంపెనీల మోసాలతో కోకో రైతులు నష్టాలు కూరుకుపోతున్నారని రాష్ట్ర సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది.గురువారం పెదవేగి మండలం విజయరాయి, గాంధీనగర్ లోని సీతారామ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు బొల్లు రామకృష్ణ, బోళ్ళ సుబ్బారావు,ఈడ్పుగంటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సదస్సులో కోకో రైతుల సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,కృష్ణా,ఎన్టీఆర్,కోనసీమ తదితర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కోకో రైతులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కోకో రైతుల తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కోకో సాగు సంక్షోభంలో ఉందని, రైతులు నష్టాల్లో ఉన్నారని చెప్పారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్ గా మారి రైతులను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కోకో తోటల సాగు ఉందని,ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో కోకో అంతర పంటగా ఉందన్నారు. ప్రపంచ కోకో ఉత్పత్తిలో మన దేశం ప్రపంచంలో 20 దేశాల్లో 20వ స్థానంలో ఉందని,మన దేశ అవసరాలకు తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తి లేదు. 80 శాతం కోకో ను ఇతర దేశాల నుండి మన దేశం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కంపెనీలు పోటీపడి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలో గింజలను 1040 రూపాయల వరకు కొనుగోలు చేసి,ఈ సంవత్సరం కంపెనీలు సిండికేట్ గా మారి అంతర్జాతీయ ధర ఇవ్వడం లేదన్నారు. పైగా ఆన్ సీజన్ గింజలు కొనుగోలు చేయడం లేదని,సీజన్ కోకో గింజలు ధర రోజురోజుకీ తగ్గించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇచ్చి కోకో గింజలు కొనుగోలు చేయాలని, పాత గింజలు వెంటనే కొనాలని, కంపెనీలు రైతులను పెడుతున్న ఇబ్బందులను తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ కోకో రైతులం సంఘటితంగా లేకపోవడం వలన కంపెనీలు సిండికేట్ గా మారి మనల్ని ఇబ్బంది పెడుతున్నాయన్నారు. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదన్నారు. కంపెనీలు మాత్రం ఆన్ సీజన్ గింజలు కొనలేమని,నాణ్యత లేదని బుకాయిస్తూ రోజురోజుకీ ధర తగ్గించి వేయడం దారుణమని విమర్శించారు. ఇంతక ముందు లేని గ్రేడింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చారన్నారు. కంపెనీలు కొత్త గింజలు కొంటామని పాత గింజలు కొనలేమని చెప్పడం అన్యాయమన్నారు. కొత్త గింజలు 650 రూపాయల నుండి 600 లకు ఇప్పుడు 550 లకు ధర తగ్గించారని,ఈ ధర మరింత తగ్గిస్తామని కంపెనీలు రైతులను బెదిరిస్తున్నాయన్నారు. అన్ సీజన్ గింజలను 200 నుండి240 రూపాయి లకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. అయితే ఈ కొనుగోలు కూడా నామ మాత్రమేనని అన్నారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని,ఇటీవల ఎరువులు, పురుగుమందులు ధరలు, కూలీ ఖర్చులు పెరిగాయి. కోకో గింజలు ధర పెరిగిన తర్వాత కౌలు రేట్లు పెరిగాయని చెప్పారు.ప్రస్తుతం కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని,అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కంపెనీలు రైతుకు తగిన ధర ఇవ్వడం లేదని, కాబట్టి వ్యత్యాసపు ధర ప్రభుత్వం చెల్లించే విధంగా రైతును ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదల చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కోకో రైతులు అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సదస్సులో విజయరాయి ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మాధవీలత, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతుల సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకటరావు, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, ప్రముఖ కోకో రైతులు పర్వతనేని గంగాధర రావు (బాబ్జి), బొమ్మా రెడ్డి రామచంద్రారెడ్డి, ఆశ్రమం ప్రసాద్, కోనేరు సతీష్ బాబు,కూసం రామిరెడ్డి, పానుగంటి అచ్యుతరామయ్య, గుడిబండి వీరారెడ్డి,ఎస్.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సిహెచ్.బాబూరావు, తూర్పుగోదావరి జిల్లా కోకో రైతు ఉప్పల కాశీ, కోనసీమ జిల్లా కోకో రైతు కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కోకో రైతు కొసరాజు రాధాకృష్ణ తదితరులు మాట్లాడారు.

### 24న ధర్నాలు,రాస్తారోకోలు..

కోకో గింజలు కొనుగోలు సమస్యపై ఈనెల 24,25 తేదీల్లో ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంపీలు ఎమ్మెల్యేలు, జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించాలని, సమస్యను పరిష్కరించకపోతే కోకో గింజలు కొనుగోలు చేస్తున్న కంపెనీల గోడౌన్స్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోకో రైతుల రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. సదస్సు లో పలు తీర్మానాలు చేశారు.

## రేషన్ కార్డు దారులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలి..

**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రేషన్ కార్డులకు సంబంధించిన యూనిట్ల తాలూకు పెండింగ్ ఉన్న ఈ కేవైసీ జాబితాను విడుదల వారి బయోమెట్రిక్ తో పూర్తి చేయాలని బాపట్ల డీఎస్ఓ విలియమ్స్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాకు సంబంధించిఅన్ని మండలాల రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఆదేశాల మేరకు, జారీ చేసిన జాబితా ప్రకారం మిగిలిన 1,17,000 యూనిట్లు తాలూకు ఈ కేవైసీని సత్వరమే పూర్తిచేయాలని చెప్పారు. సమావేశంలో బాపట్ల డిఎస్ఓ ఈబి విలియమ్స్, సి ఎస్ డి టి లు ఫణి కుమార్, ఓంకార్, గీత సిఎస్ఆర్ఐ లు పాల్గొన్నారు.



## పురపాలక సంఘ పరిధిలో కమిషనర్ సుడిగాలి పర్యటన..

సిబ్బంది హాజరు పట్టిక పరిశీలన..

ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్..



**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల లో గురువారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. స్థానిక కర్లపాలెం రోడ్డు అటవీశాఖ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసిన ఆయన, కార్మికులతో మాట్లాడి వార్డుల లో ప్రతిరోజు నిర్వహిస్తున్న పారిశుధ్యం పై నేరుగా వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీల పూడికతీత పనుల సిబ్బందితో మాట్లాడారు. రైలు పేట లో వారు చేస్తున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.పూడిక తీత పనులను వేగవంతం చేయాలని, అలసత్వం వహించకూడదని అన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో మాట్లాడారు.త్రాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు.వార్డుల లో స్వయంగా తిరిగి త్రాగునీటి సరఫరా గురించి ప్రజలనే అడిగి వివరాలు తెలుసుకున్నారు.లీకులను గుర్తించి సత్వరమే వాటిని బాగు చేయాలని సూచించారు.ప్రతిరోజు సాంకేతిక పరీక్షలు ల్యాబ్ లో చేసిన తదుపరి పూర్తి సురక్షితమని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పట్టణానికి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం రోడ్లపై ఎక్కడా చెత్త నిల్వ లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ.డి. శ్రీనివాసరావు గారు పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మహిళల భద్రత కోసమే శక్తి యాప్..

ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు..

నర్సింగ్ కాలేజీలో శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన..



**ఏలూరు, మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్ సిఐ ఎం సుబ్బారావు పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు నేతృత్వంలో గురువారం ఏలూరు గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో "శక్తి యాప్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, దాని ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించుకోవాలనే అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు మాట్లాడుతూ మహిళల కు అత్యవసర సందర్భాల్లో కేవలం ఒక్క క్లిక్తో పోలీసులకు సమాచారం చేరేలా ఈ యాప్ రూపొందించబడిందని వివరించారు. మహిళలు తమ భద్రతకు సంబంధించిన సమస్యలను భయపడకుండా, సంకోచం లేకుండా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్ ద్వారా ఎలాంటి పరిస్థితుల్లోనైనా తక్షణ సహాయం పొందవచ్చునని వివరించారు. ఏదైనా అసౌకర్యం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, మహిళా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో హాస్టల్ డే సెలబ్రేషన్...






**బాపట్ల జిల్లా మార్చి 20 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో హాస్టల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఈసి అధ్యక్షులు ముప్పులనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ తమ పూర్తి శక్తి సామర్థ్యాలను తమ కెరీర్ పై పెట్టాలని విద్యార్థినిల కు పిలుపునిచ్చారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా రాజ్యమేలుతున్న తరుణంలో విద్యార్థినిలు సమయం వృధా చేసుకోకుండా సోషల్ మీడియా జ్యాధ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ లకు ఎంతో వినోదాన్ని పంచాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ఈ.జి. కె.మూర్తి, డాక్టర్ వి.సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హిజ్రా హత్య కేసు చేదించిన పోలీసులు

నిందితుడి అరెస్ట్..

దర్యాప్తు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..




**అనకాపల్లి,కశింకోట, మార్చి 20, (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అనకాపల్లి జిల్లా కాశి%శీ%కోట పోలీస్ స్టేషన్ పరిధి బయ్యారం గ్రామం అండర్ బ్రిడ్జి వద్ద ఈనెల 18వ తేదీన లభించిన మృతురాలి శరీర భాగాలు కు సంబంధించిన కేసులో పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. చంపబడింది ట్రాన్స్ జెండర్ గా పోలీసు గుర్తించారు. పోలీసులు దర్యాప్తులో పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం చంపబడింది దీపు అనే దిలీప్ కుమార్(35) గా గుర్తించారు. మృతురాలు దీపు, నిందితుడు దుర్గాప్రసాద్ అనే బన్నీ గత నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారని అయితే నిందితుడు దీపు ప్రవర్తన పై అనుమానం పెంచుకుని క్రూరంగా హత్య చేసినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడయింది. అంతేకాకుండా నిందితుడు దీపు ను చంపటానికి ప్రధాన కారణాలు తాను రెండో వివాహం చేసుకోవాలని ఆలోచన, అలాగే మృతురాలి ఆభరణాల పై ఉన్న దురాశ వెరసి ఈ హత్యకు ముఖ్య కారణాలు గా పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు దీపును 17వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత క్రూరంగా హత్య చేసి మృతురాలి శరీర భాగాలు కశింకోట మండలం, బయ్యారం గ్రామం అండర్ బ్రిడ్జి వద్ద, అనకపల్లి, డైట్ కళాశాల, నాగార్జున సిమెంట్స్ సమీపం, కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామం సమీపంలో పడవేసినట్లు పోలీసులు గుర్తించారు. ముందుగా ఈనెల 18వ తేదీ వీఆర్వో నుంచి సమాచారం అందుకున్న కశింకోట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అతని బృందం కలిసి బయ్యవరం గ్రామంలోని అండర్ బ్రిడ్జ్ వద్దకు వెళ్ళారు. అక్కడ వారు ఒక మహిళ నడుము నుండి కింద భాగం, ఆమె కుడి చేయి కనుగొన్నారు. అనకాపల్లి డీఎస్పీ శ్రీమతి శ్రావణి మరియు ఇతర సీనియర్ అధికారు లకు శరీర భాగాల విషయం తెలిసిన గంటలో సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అదేవిధంగా ఇన్చార్జి ఎస్పి వకుల్ జిందాల్ నేర స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయమై పోలీస్ శాఖ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయగా శవంను దీపు అనే దిలీప్ కుమార్ (వయస్సు సుమారుగా 35 సంవత్సరాలు), ట్రాన్స్‌జెండర్ గా గుర్తించారు. విచారణలో హత్య చేసిన నిందితుడు దుర్గ ప్రసాద్ అనే బన్ని గా నిర్ధారించారు. నిందితుడు దీపుపై క్యారెక్టర్ పై అనుమానం పెంచుకున్నాడు. అంతేకాకుండా నిందితుడు రెండవ వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యం, మృతురాలి ఆభరణాలు కూడా పొందాలనే ఆశతో ఆమెను క్రూరంగా చంపి, ఆమెను ముక్కలుగా కోసాడు. మరణించిన వ్యక్తి అన్ని శరీర భాగాలను పోలీసులు క్షణాల్లో ఛేదించారు. కాగా నిందితుడిని గురువారం కశింకోట మండలంలోని విసన్నపేట గ్రామం వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఈ దురదృష్టకర ఘటనలో హత్యకు గురైన దీపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. నిందితుడికి కఠిన శిక్షల పడేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటామని హిజ్రా సమాజానికి హామీ ఇచ్చారు. కేసులో సీనియర్ పోలీస్ అధికారులు సూచనలు సలహాలతో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి శ్రావణి ఆధ్వర్యంలో పోలీసులు 8 బృందాలుగా ఏర్పడి గంటల వ్యవధిలోనే సంచలనం సృష్టించిన హత్య కేసును చేధించాయని, 8 దర్యాప్తు బృందాలను, సీసీటీవీ కెమెరాలు, టవర్ డంప్, క్లూస్ టీం, కల్వర్టు లు, నిందితుడిని అరెస్ట్ చేసిన బృందాన్ని ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. మీడియా సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, కసింకోట ఇన్స్పెక్టర్ ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం..

## ఖాతాదారులకు విలువైన సూచనలు..






**బాపట్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భారతీయ రిజర్వ్ బ్యాంకు మరియు అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం బాపట్ల పట్టణం లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా వారి డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్నెస్ ఫండ్ ఆర్థిక సహాయం తో జరిగింది. కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ కె శివ కృష్ణ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ టి కమలాకర్ రావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జె శ్యామ్ కుమార్, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి వెంకటేశ్వర్లు,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ టి.రాగవేంద్ర,ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ మేనేజర్ ఎ వి నాయక్,మెప్మా సి.యమ్.యమ్ ఎన్ సుబ్రమ ణ్యం, రిసోర్స్ పర్సన్స్ జానకి రావు, రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ కె సృజన్, ఆవార్డు సంస్థ సెక్రెటరీ రమణయ్య, పాలొగొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ ఖాతాదారు లందరు తప్పనిసరిగా నామినేషన్ చేయించుకోవాలని బ్యాంకు ఖాతాను సక్రమంగా వాడాలని అలా వాడకపోతే ఖాతాలలో ఉన్న డబ్బు 10 సంవత్సరాల తర్వాత రిజర్వు బ్యాంకుకు వెళుతుంది అని వివరించారు. రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ తీసుకున్న లోను సక్రమంగా సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలు పొంది సిబిల్ స్కోర్ పెంచుకోవలివలని ఖాతాదారులందరూ కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలలో చేరాలని విజ్ఞప్తి చేశారు. అవార్డు సంస్థ సెక్రటరీ మాట్లాడుతూ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ చెప్పొద్దు అని అలాగే సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లోన్ రీపేమెంట్ గురించి కళాకారులు వీధి నాటిక ప్రదర్శించారు. కార్యక్రమం లో గ్రూప్ మహిళలు, యువకులు,రైతులు అవార్డు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లో సినీ ప్రముఖులు



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బెట్టింగ్ యాప్ వ్యవహారం సినీ ప్రముఖల మెడకు చుట్టుకుంది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వివాదాస్పదంగా మారిన బెట్టింగ్ యాప్స్ ప్రచారంపై పోలీసులు దృష్టి సారించడంతో పలువురిపై కేసులు నమోదు అయ్యాయి. బెట్టింగ్ యాప్స్ వలలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక పరిమాణాలు చోటు చేసుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడి వేల సంఖ్యలో యువకులు ప్రాణాలు కోల్పోవడంతో తెలంగాణ పోలీసులు వాటిని ప్రమోట్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆన్‌లైన్ వేదికలపై వాటిని ప్రమోట్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. బుధవారం మియాపూర్ పిఎస్ పరిధలో నమోదు చేసిన కేసులో 25మందిపై అభియోగాలు నమోదు చేశారు.రెండ్రోజుల క్రితం బెట్టింగ్ ప్రమోట్ చేస్తున్న 11మందిపై కేసులు నమోదు చేయగా తాజాగా మియాపూర్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. 25మందిపై బిఎన్ఎస్ సెక్షన్లతో పాటు తెలంగాణ గేమింగ్ యాక్ట్, ఐటీ యాక్ట్ లోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు పోలీసులు ప్రకటించారు. అభియోగాలు ఎదుర్కొంటున్న వారిలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. వీరంతా జంగిల్ రమ్మీ, ఏ23, యోలో 247, ఫెయిర్ ప్లే, జెట్ విన్ వంటి యాప్‌లను ప్రమోట్ చేశారు. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లుగా ఉంటూ బెట్టింగ్‌ను ప్రమోట్ చేస్తున్న అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు శేషాయాని సుప్రీత ఉన్నారు. సామాజిక కార్యకర్త ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు వీరిపై కేసులు నమోదు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను తప్పుదోవ పట్టిస్తున్న యూట్యూబర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సూచనలతో విశాఖపట్నానికి చెందిన యూ ట్యూబర్ లోకల్‌బాయ్ నానిపై మొదట కేసు నమోదు చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు చెందిన బయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదైంది.యూట్యూబ్ వీడియోలను ప్రమోట్ చేసే ముసుగులో బెట్టింగ్ యాప్‌లకు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి వారి నుంచి డబ్బు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగుల ద్వారా తాము విపరీతంగా ఆర్జించినట్టు వల వేస్తున్నారు. ప్రమోషనల్ కోడ్స్ రూపంలో యువతకు వల వేసి వారి బెట్టింగులు ఆడే డబ్బుల్లో ప్రమోట్ చేసినందుకు రిఫరల్ డబ్బులు పొందుతున్నారు. నాలుగైదేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఈ తరహా ఆర్థిక నేరాలు చాపకింద నీరులా సాగుతున్నాయి.మార్చి 17న నమోదైన కేసులో 11మందిపై పంజాగుట్ట పోలీసులు క కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్ బాధితులు ముందుకు రావాలని ఐపీఎస్ అధికారి సజ్జనార్ పిలుపునివ్వడంతో పాటు సోషల్ మీడియాలో యూట్యూబ్ ట్రావెలర్ అన్వేష్ వంటి వారు కేసులు పెట్టాలని ప్రచారం చేస్తున్నారు. దీంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయిస్తున్నారు.

### ఊబిలోకి లాగేలా వల వేస్తూ?

ఈ క్రమంలో బెట్టింగుల ఆడటం, డబ్బు పోగొట్టుకున్న తర్వాత పోయిన చోట వెదుక్కోవాలనే ధోరణితో అప్పుల పాలవడం, చివరకు వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు పెరిగాయి.కొన్నేళ్లుగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బుల్లి తెర నటులు, సినీ ప్రపంచంలో అవకాశాలను వెదక్కుంటున్న యువతులు ఈ ఆర్థిక నేరాల్లో పాల్గొంటున్నారు.

## నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు...

ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్... కే విజయ...




**బాపట్ల జిల్లా మార్చి 20 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** నవోదయం 2.%ాం% కార్యాచరణలో భాగంగా ఒంగోలు అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కె విజయ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బాపట్ల కార్యాలయం లో బెల్లం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సదరు వ్యాపారస్తులకి నాటు సారా తయారీకి ఉపయోగించే విధంగా బెల్లం అమ్మకాలు చేయవొద్దు అని మరియ నాటు సారా తయారు చేసే వారి గురించిన వివరాలు తెలియపరచాలని అసిస్టెంట్ కమిషనర్ కే విజయ తెలిపారు నాటు సారా తయారీకి ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు అనంతరం బెల్లం వ్యాపారస్తులతో కలిసి బాపట్ల నగరంలో నవోదయం 2.0 లో భాగంగా నాటసార వ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జి దేవదత్తు అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. గీతిక మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీష్‌రావుపై 2024 డిసెంబర్‌లో ఈ కేసు నమోదు అయింది. రాజకీయ కుట్రపూరితంగానే తనపై కేసు పెట్టారని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. మొదట్లో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెబుతూ వచ్చిన హైకోర్టు ఇవాళ(20 మార్చి 2025) కీలక తీర్పు వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ చేయకుండానే పోలీసులు ఈఎఫ్ఐ ఫైల్ చేశారని కోర్టు తప్పుపట్టింది. సుదీర్ఘ వాదనల అనంతరం తుదితీర్పును వెలువరించింది.హరీష్ రావుపై నమోదైన కేసులో ఎలాంటి ఆధారాలు లేని అందుకే కొట్టేస్తున్నట్టు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారమైపోయిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి హైకోర్టు గుణపాఠం నేర్పిందని అభిప్రాయపడ్డారు. చక్రధర్‌గౌడ్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తన ఫోన్‌ను ట్యాప్ చేసి వేధించారని పంజాగుట్ట పోలీసులకు కంప్లైంట్ చేశారు. దీని ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత కేసని కొట్టేయాలని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు ఫిబ్రవరి 27 నాటికే పూర్తి అయ్యాయి. తీర్పును మాత్రం హైకోర్టు గురువారం వెలువరించింది. హరీష్‌రావు తరపున దామ శేషాద్రినాయుడు, ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రభుత్వం భయభ్రాంతలుకు గురి చేసేలా కేసులు పెడుతోందని ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. ఈ కేసు వేసిన వ్యక్తి చక్రధర్‌గౌడ్‌పై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి కేసులు ఉన్న వ్యక్తికి మద్దతుగా ప్రభుత్వం వాదనలు చేస్తోందన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు కేసును బలపరిచే ఎలాంటి సాక్ష్యాలు లేవని తేల్చింది. అందుకే ఈ కేసు కొట్టేస్తున్నట్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ కేసులో కొందరు అధికారులు ఇరుక్కున్నారు. ఆ కేసు సాగుతున్న టైంలోనే హరీష్‌రావుపై కేసు నమోదు కావడం అప్పట్లోనే సంచలనంగా మారింది. ఆయన్ని కూడా అరెస్టు చేస్తారనే ప్రచారం జరిగింది. ఇంతలో హైకోర్టు జోక్యంతో కేసు విచారణకు అడ్డంకి ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా కేసు కొట్టేయడంతో ఏం చేయనున్నారనే ఉత్కంఠ నెలకొంది.

## స్నేహం ముసుగులో ఫ్రెండ్స్‌తో అత్యాచారం

**నల్గొండ :** స్నేహం ముసుగులో మోసాలు చేస్తారని విన్నాం కానీ, మరీ ఇంత నీచానికి దిగజారిపోతారని ఇప్పుడే తెలుస్తోంది. అసలు ఏ మాత్రం భయం లేకుండా, తప్పు చేస్తామనే ఇంకితం లేకుండా ఓ ఆడపిల్ల జీవితం నాశనం చేసింది మరో యువతి. స్నేహం పేరుగా మంచిగా నటించి, ఓ రోజు ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచింది. పార్టీ చేసుకుందామంటూ ఆమెతో బలవంతంగా మద్యం తాగించి, మత్తు ఎక్కిన తర్వాత తన ప్రియుడితో ఆమెపై అత్యాచరం చేయించింది. ఆ దారుణాన్ని వీడియో కూడా తీసింది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఓ యువతిపై ఆమె స్నేహితురాలు దారుణానికి ఒడిగట్టింది.పార్టీ చేసుకుందామని ఇంటికి పిలిచి, బలవంతంగా మద్యం తాగించి తన ప్రియుడు ప్రమోద్‌తో ఆమె అత్యాచారం చేయించింది. ఆ దృశ్యాలను వీడియో తీసి తర్వాత బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడింది. బాధితురాలని హుజూరాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపానికి తీసుకెళ్లింది. మళ్లీ మద్యం తాగించి ఈ సారి ప్రమోద్‌తో పాటు అతని స్నేహితుడు హరీశ్ కూడా అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తులో ఉన్న సదరు యువతిపై ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ సమయంలోనే బాధితురాలి ప్రైవేటు వీడియోలు, ఫొటోలు తీశారు.విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించి ఇంటి వద్ద వదిలిపెట్టారు. అయితే ప్రైవేటు వీడియోలు తీసిన కామాంధులు బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించారు. తాము ఫోన్ చేసి పిలిచినప్పుడల్లా రావాలని, అడిగినంత డబ్బు ఇవ్వాలని బెదిరింపులకు దిగారు. రాకపోతే ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతామంటూ భయపెట్టారు. వారి బెదిరింపులతో విసిగిపోయిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇద్దరు యువకులు, వారికి సహకరించిన మరో యువతిపైనా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద నేటి నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్, యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ తెలిపారు.



# ఖాళీ కడుపుతో వీటిని తినడం ఎంత డేంజరో తెలుసా?

రాత్రి పన్నెండు గంటలు ఖాళీ కడుపుతో ఉండటం అంటే మన శరీరం దాదాపు రాత్రంతా ఉపవాసం ఉన్నట్టే. తరువాతి రోజును రిఫ్రెషింగ్ గా స్టార్ట్ చేయాలంటే మన జీవక్రియలకు అవసరమైనంత శక్తి లభించాల్సిందే.అందుకే మనం రోజును ఏం తిని మొదలు పెడుతున్నామనేది చాలా ముఖ్యం. కొన్ని రకాల ఆహారాలు ఖాళీ కడుపుతో తినకుండా ఉండటం మంచిదని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే అవి ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయంటున్నారు. ఖాళీ కడుపు ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఇవి జీర్ణాశయంలోని సున్నితమైన పొరను చికాకు పరుస్తాయి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఫైబర్ కలిగిన సమతుల అల్పాహారం తిన్నప్పుడే రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. మనం రోజంతా ఫోకస్ గా ఉండేందుకు ఉదయం అంతా స్థిరమైన శక్తిని అందించడానికి సహాయపడుతుంది. అయితే, బ్రేక్ ఫాస్ట్ లో ఈ కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవచ్చు. మరికొన్ని తీసుకోకూడదట. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మకాయ నీరు త్రాగడం వల్ల మీ జీవక్రియను ప్రారంభించడానిక చక్కని మార్గం. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపడుతుంది. ఓట్ మీల్ ఫైబర్ కు గొప్ప మూలం. ఉదయం అంతా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది.గ్రీకు పెరుగులో ప్రోటీన్, ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి, ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుడ్లు ప్రోటీన్ తో పాటు మరెన్నో అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి కడుపునింపడంతో పాటుగా పోషకాలతో కూడిన అల్పాహారంగా పనిచేస్తాయి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. జీవక్రియను పెంచడానికి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. బెర్రీలు కేలరీలు తక్కువగా మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇవి బరువు నిర్వహణకు గొప్ప ఎంపికగా చేస్తాయి. బాదం పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ ఫైబర్ కు ఇది మంచి మూలం. ఇవి ఖాళీ కడుపుతో సంతృప్తికరమైన చిరుతిండిగా చేస్తాయి. చియా గింజలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఫైబర్ కు మంచి సోర్స్ గా పనిచేస్తాయి. ఇవి మీ ఉదయం దినచర్యకు పోషకాలను జోడిస్తుంది. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల కడుపులో యాసిడ్ ఉత్పత్తి పెరుగుతుంది. కొంతమందికి అసౌకర్యం కలుగుతుంది. కారంగా ఉండే ఆహారాలు కడుపు పొరను చికాకుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ లేదా అజీర్ణానికి దారితీస్తాయి. సిట్రస్ పండ్లు యాసిడ్లను కలిగి ఉంటాయి.ఖాళీ కడుపుతో వీటిని తింటే కడుపులో చికాకు కలిగిస్తాయి. కార్బోనేటేడ్ పానీయాలు, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తినేటప్పుడు, గ్యాస్ ఉబ్బరం కలిగిస్తాయి. చక్కెర కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలలో వేగంగా పెరుగుదలకు కారణమవుతాయి. దీని వలన రోజు తరువాత తినే ఆహారంలో హెచ్చుతగ్గులు సంభవిస్తాయి. వేయించిన ఆహారాలలో అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఖాళీ కడుపుతో జీర్ణం కావడం కడుపుకు కష్టంగా ఉంటుంది.

## టమాటాలు అధికంగా తింటున్నారా?



టమోటాలు చాలా రకాలుగా తింటారు. ఇది కూరల్లో, గ్రేవీ, సూప్, సలాడ్లను చిక్కగా చేయడానికి ఉపయోగిస్తారు. టమాటా ఆహారం రుచిని పెంచుతుంది. పచ్చి టొమాటోను సలాడ్ రూపంలో తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. టమాటాలు నిత్యం మనం కూరల్లో వాడుతూ ఉంటాం. అయితే టమాటాల వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే టమోటాలు చాలా రకాలుగా తింటారు. ఇది కూరల్లో, గ్రేవీ, సూప్, సలాడ్లను చిక్కగా చేయడానికి ఉపయోగిస్తారు. టమాటా ఆహారం రుచిని పెంచుతుంది. పచ్చి టొమాటోను సలాడ్ రూపంలో తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. దీనివల్ల కడుపులోని పురుగులు నశిస్తాయి. టమోటాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు టమోటాలలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. టమోటాలలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. లైకోపీన్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. టమోటాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది బలమైన రోగనిరోధక వ్యవస్థకు అవసరం. ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. టమోటాలలో విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల వృద్ధాప్య సంకేతాలు, మచ్చలు తగ్గడం ద్వారా ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. టమోటాలలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను సజావుగా ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. టమోటాలలోని పొటాషియం, మెగ్నీషియం రక్తనాళాల పనితీరును మెరుగుపరచడం ద్వారా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. విటమిన్ ఎ, బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉన్న టమోటాలు కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి .. అవి వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం కలిగిన టమోటాలు బరువు నిర్వహణకు మద్దతు ఇస్తూ మిమ్మల్ని కడుపు నిండిన అనుభూతి కలిగంచడంతోపాటు హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి.

## ఈ అలవాట్లు లేకపోతే జీవితం ఆగమే



మనం తలుచుకోవాలే గానీ జీవితాన్ని సక్సెస్ బాటలోకి నెట్టడం ఏమంత పెద్ద విషయం కాదు. మనం రోజూ చేసే చిన్న పొరపాట్లే మనల్ని సక్సెస్ కు చేరువ కానీయకుండా ఆపుతుంటాయి. ఈ 8 అలవాట్లను గనక కచ్చితంగా పాటించగలిగితే ఇక వారికి లైఫ్ లో తిరుగుండదని నిపుణులు చెప్తున్నారు. ఉరుకుల పరుగుల జీవితం మనుషుల ఆరోగ్యంపై పెను సవాలు విసురుతోంది. పూర్వం ఎన్ని పనులున్నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసేంతా ఉండేవి కావు. అలాంటిది ఇప్పుడు యాంత్రిక జీవనంలోకి అలవాటుపడ్డాం. మారిన జీవన శైలితో లేనిపోని రోగాలన్ని మన శరీరాల్లో తిష్ట వేసుకుని కూర్చుంటాయి. అయితే నిత్యం మనం చేసే చిన్న చిన్న పనులే రోజూవారి జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. జీవితంలో భారీ మార్పులకు దారితీసే అలవాట్ల గురించి నిపుణులు ఆసక్తికర విషయాలు చెప్పారు. ఈ అలవాట్లు మీకు లేకపోతే వెంటనే అలవర్చుకోవాలని సూచిస్తున్నారు. పెద్దలు మొత్తుకుని చెప్పినా యువత చాలా వరకు బ్రహ్మ ముహూర్తంలో మేల్కొనడానికి ఇష్టపడరు. ఉదయం 5 గంటలకే నిద్ర మేల్కోవడం ద్వారా ఎన్నో పనులను అనుకున్న సమయం కంటే ముందుగానే చేయవచ్చు. త్వరగా మేల్కుంటే స్వీయసంరక్షణ, ప్లానింగ్, ఒత్తిడి లేని ఉదయం మన సొంతమవుతుంది. ఈ అలవాటు అందరిలో మనల్ని ప్రత్యేకంగా ఉంచుతుంది. మెదడు చురుగ్గా పని చేస్తుంది. బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచిన వెంటనే శరీరాన్ని తగినంతగా నీరు ఇవ్వాలి. తద్వారా జీవక్రియ మెరుగుపడుతుంది. అంతేకాకుండా శక్తిని పెంపొందించడంలో నీరు కీలకం. ఈ అలవాటు ఆరోగ్యాన్ని అలాగే మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇతరులు చేసే మేలు మర్చిపోకుండా కృతజ్ఞత భావంతో ఉండాలి. సంక్లిష్ట పరిస్థితిలో సహాయపడేవారు కొందరుంటారు. మనం అడగకపోయినా మనకు అవసరమైన ఉపకారం చేసే వారు కొందరుంటారు. వీరికెప్పుడూ కృతజ్ఞులమై ఉండాలి. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. వ్యాయామం మానవ జీవితంలో ముఖ్యమైన అంశం. వ్యాయామం వల్ల శారీరకంగా, మానసికంగా ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది గుండె జబ్బులు, మధుమేహం, అధిక బరువు తదితర సమస్యల బారిన పడకుండా చేస్తుంది. శరీరానికి చెమటొచ్చే వ్యాయామాలు రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. రన్నింగ్, జాగింగ్ కూడా మంచివే. గొప్ప వ్యక్తుల లక్షణాల్లో పుస్తకాలు, పేపర్లు చదవడం ఒకటి. నిత్యం చదవడం వల్ల జ్ఞానం సంపాదించొచ్చు. ఇంతే కాకుండా ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇతర అంశాలపై దృష్టి మరలకుండా ఏకాగ్రత పెంపొందుతుంది. తెలియని విషయంపై స్పష్టంగా మాట్లాడగలరు. జీవితంలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవరుచుకోవాలి. ఉదయం లేవగానే మీ బెడ్‌ను(పరుపు) సర్దుకుంటే మనస్సు గందరగోళానికి గురి కాదు. మానసిక ప్రశాంతత కావాలంటే పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమే.

## వేసవిలో ఈ పదార్థాలను ఆహారంలో చేర్చుకోండి!

మారుతున్న కాలానికి అనుగుణంగా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవాలంటే ఆహారంలో కూడా ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవాలి. ఆహారం పౌష్టికాహారంగా, అందరికీ ఉపయోగపడేలా, సులభంగా లభించే వస్తువులుగా ఉండాలి. ఈ సమయంలో వేసవి ప్రారంభమవుతుంది. వాతావరణం మారినప్పుడు అది నేరుగా మన శరీరంపై ప్రభావం చూపుతుంది. శరీరం ఫిట్‌గా ఉంటే మీరు అనారోగ్యానికి గురవుతారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ సమయం సవాలుగా మారుతుంది. ఎక్కువ నూనె లేదా వేడి ఆహారాన్ని తినడం వల్ల పొట్ట ఆరోగ్యం పాడవుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వేసవి, సూర్యరశ్మి ప్రారంభం కాకముందే మన ఆహారంలో అవసరమైన మార్పులు చేసుకోవాలి. ఈ సమయంలో ఆహారంలో ప్రోబయోటిక్స్, యాంటీఆక్సిడెంట్లు, హైడ్రేటెడ్ ఫుడ్స్, లైట్ ప్రొటీన్లు కలిగిన ఆహారాలు సమృద్ధిగా ఉండాలి. ఈ ఆహారాలు తినడం వల్ల శరీరం రిఫ్రెష్‌గా ఉంటుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం మంచిది. ఇది శరీరానికి హైడ్రేషన్ అందిస్తుంది. కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే పానీయం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొబ్బరి నీరు చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఈ సమయంలో మార్కెట్‌లో పుచ్చకాయల విక్రయాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పండు 90% నీటితో నిండి ఉంటుంది. ఇది నిర్జలీకరణ సమస్యను తొలగిస్తుంది. ఈ సీజన్‌లో అజీర్తి సమస్య కూడా పెరుగుతుంది. పుచ్చకాయ తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడి చర్మ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. రోజూ పుచ్చకాయ తినడం వల్ల ప్రతి రోజుకి కావలసినంత శక్తి లభిస్తుంది. పెరుగు, రుచిగల పెరుగు రెండూ వేసవిలో తినడానికి ఉత్తమ ఎంపికలు. వీటిని ప్రతిరోజూ తినవచ్చు. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వీటిలో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పెరుగు శరీర ఉష్ణోగ్రతను కూడా తక్కువగా ఉంచుతుంది. పెరుగు తినడానికి సరైన సమయం పగటిపూట. వేసవిలో రోజూ తినాల్సిన కూలింగ్ గుణాలు కలిగిన మరో సూపర్ ఫుడ్ ఇది. కీరదోసకాయలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చెడు టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడతాయి. దోసకాయ సలాడ్, రైతా లేదా తాజా జ్యూస్ తాగడం వల్ల చాలా వరకు ప్రయోజనం ఉంటుంది. నిమ్మకాయ, ఇతర సిట్రస్ పండ్లు రోగనిరోధక శక్తి.. విటమిన్ సి గొప్ప వనరులు. వీటిని రోజూ తినడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. నిమ్మరసం తాగడం వల్ల వాపు తగ్గుతుంది. మొటిమలు, చర్మం పొడిబారడం వంటి సమస్యలను అధిగమించడానికి మీరు నిమ్మ, నారింజ, ద్రాక్షను కూడా తినవచ్చు.



# బిజినెస్

## 3 రోజుల్లో రూ.14 లక్షల కోట్ల లాభం



ఈక్విటీ సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒకదశలో 267 పాయింట్ల మేర పుంజుకున్నప్పటికీ, చివరికి 147.79 పాయింట్ల లాభంతో 75,449.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 73.30 పాయింట్ల వృద్ధితో 22,907.60 వద్ద ముగిసింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, కేపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లలో మదుపరులు కొనుగోళ్లు పెంచడంతోపాటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మళ్లీ మన మార్కెట్లో పెట్టుబడులు పెడుతుండటం ఇందుకు దోహదపడింది. గడిచిన మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1,620.14 పాయింట్లు (2.19 శాతం) పుంజుకుంది. మూడు రోజుల ర్యాలీలో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.13.82 లక్షల కోట్లు పెరిగి రూ.405.01 లక్షల కోట్లకు (4.68 లక్షల కోట్ల డాలర్లు) చేరింది. బీఎస్ఈ మార్కెట్ క్యాప్ మళ్లీ రూ.400 లక్షల కోట్ల మైలురాయిని దాటడం దాదాపు నెల రోజుల తర్వాత ఇదే మొదటిసారి.


## తిరుపతిలో స్టోర్‌ను ప్రారంభించిన రివర్




స్టోర్ యొక్క సౌందర్యం లో ప్రధాన ఆకర్షణగా ఇండీ నిలుస్తుంది. మన రోజువారీ జీవితంలో ఇండీ ఎలా మిళితం అవుతుందో వర్ణిస్తూ అత్యంత జాగ్రత్తగా రూపొందించిన ప్రాంగణం ఇది . ఈ కథనం నది యొక్క తత్వానికి అనుగుణంగా ఉంటుంది. బెంగళూరుకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ రివర్, తిరుపతిలో తమ స్టోర్‌ను ప్రారంభించింది. రివర్ స్టోర్ కస్టమర్‌లకు ఇండీ, యాక్సెసరీలు మరియు మర్చండైజ్ తో సహా అన్ని రివర్ ఉత్పత్తుల శ్రేణిని ప్రత్యక్షంగా చూసే అవకాశం అందిస్తుంది. దాదాపు 829 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రివర్ స్టోర్ రేణిగుంట రోడ్డు లో సాస్త ఆటోమోటివ్ భాగస్వామ్యంతో ప్రారంభించబడింది. తిరుపతిలోని ఈ స్టోర్ ఉత్సాహపూరితమైన వాతావరణాన్ని కలిగి ఉంది. నదీ ప్రవాహాన్ని గుర్తుకు తెచ్చే 'ఫ్లో లైన్లు' తో బ్రాండ్ యొక్క సౌందర్యాన్ని ప్రదర్శించడానికి వైవిధ్యంగా రూపొందించబడింది. స్టోర్ యొక్క సౌందర్యం లో ప్రధాన ఆకర్షణగా ఇండీ నిలుస్తుంది. మన రోజువారీ జీవితంలో ఇండీ ఎలా మిళితం అవుతుందో వర్ణిస్తూ అత్యంత జాగ్రత్తగా రూపొందించిన ప్రాంగణం ఇది . ఈ కథనం నది యొక్క తత్వానికి అనుగుణంగా ఉంటుంది. ప్రజలను వారు ఎక్కడ నుండి వచ్చారో మరియు వారు ఉండాలనుకుంటున్నారో అక్కడికి తీసుకువెళుతుంది. గత ఏడాది డిసెంబర్‌లో విశాఖపట్నంలో స్టోర్‌ను ప్రారంభించడంతో రివర్ ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించింది. ఈ కంపెనీ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, హుబ్లీ, విశాఖపట్నం, కొచ్చి, కోయంబత్తూరు మరియు మైసూరులో 13 అవుట్‌లెట్‌లను నిర్వహిస్తోంది. రాబోయే కొద్ది వారాల్లో రివర్ తమ కార్యకలాపాలను త్రివేండ్రం, వెల్లూరు, తిరుపూర్, బెల్గాం మరియు పూణేలకు విస్తరించనుంది. మార్చి 2025 చివరి నాటికి, భారతదేశం అంతటా 25 స్టోర్లను తెరవాలని రివర్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇండీ ధర రూ1,42,999 (ఎక్స్-షోరూమ్, తిరుపతి). కస్టమర్‌లు టెస్ట్ రైడ్‌ల కోసం స్టోర్‌ని సందర్శించవచ్చు, మర్చండైజ్ ను బ్రౌజ్ చేయవచ్చు లేదా ఇండీని బుక్ చేసుకోవచ్చు.

# ఇండియాను బలోపేతం చేయడంలో భాగమవుతున్న పతంజలి!

పతంజలి ఆయుర్వేదం భారతీయ ఆరోగ్య రంగాన్ని విప్లవం చేసి, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది. స్వావలంబన, సమగ్ర ఆరోగ్యంపై దృష్టి సారించి, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తోంది. ఆయుర్వేద పరిశోధన, టెలిమెడిసిన్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తూ, భారతదేశ అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో ప్రపంచవ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణ మరియు భారతదేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టి సారించాయి. పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. దీనితో పాటు, యోగా ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో




ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. పతంజలి భవిష్యత్తు ప్రణాళికల్లో స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించింది. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది. ఆయుర్వేద ఉత్పత్తులను ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో వాటి ప్రభావాన్ని పెంచడానికి పతంజలి తన తదుపరి వ్యాపార అధ్యాయంలో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కి ప్రాధాన్యత ఇస్తోంది. టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్‌కేర్, బయోటెక్నాలజీ, పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియల ద్వారా ఆరోగ్య సంరక్షణను మరింత ప్రభావవంతంగా అందుబాటులోకి తెస్తోంది.

# పరుగులు పెడుతున్న పసిడి ధరలు

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు పెరిగి ఆల్ టైం హైకి చేరుకున్నాయి.. స్వచ్ఛమైన బంగారం ధర 90 మార్క్ దాటగా.. కిలో వెండి ధర లక్షా 15వేలకు చేరువైంది.. వాస్తవానికి మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు పెరిగి ఆల్ టైం హైకి చేరుకున్నాయి.. స్వచ్ఛమైన బంగారం ధర 90 మార్క్ దాటగా.. కిలో వెండి ధర లక్షా 15వేలకు చేరువైంది.. వాస్తవానికి మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే, మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.. 20 మార్చి 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,910, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,05,100 గా ఉంది. 10గ్రాముల బంగారంపై రూ.10, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,910, 24 క్యారెట్ల ధర రూ.90,450 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,910, 24 క్యారెట్ల ధర రూ.90,450. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,060, 24 క్యారెట్ల ధర రూ.90,600 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,910, 24 క్యారెట్ల ధర రూ.90,450 గా ఉంది.



చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,910, 24 క్యారెట్ల రేటు రూ.90,450 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,910, 24 క్యారెట్ల ధర రూ.90,450 గా ఉంది.

# స్పోర్ట్స్

# టీమిండియాకు భారీ నజరానా.. రూ. 58 కోట్లు ప్రకటించిన బీసీసీఐ!


రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసి మొత్తం టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ కైవసం చేసుకుంది. విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.. ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను భారత జట్టు గెలుచుకుంది. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసి మొత్తం టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ కైవసం చేసుకుంది. విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.. ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఆటగాళ్లు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలిచిన భారత జట్టు కోసం దీజజ భారీ నజరానా ప్రకటించింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా మారటంతో ఆటగాళ్లకు రూ.58 కోట్ల నగదు బహుమతిని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఆటగాళ్లు, కోచింగ్, సపోర్టింగ్ స్టాఫ్ మరియు సెలక్షన్ కమిటీ సభ్యులను సత్కరించేందుకు ఈ ప్రైజ్ మనీని ప్రకటించారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టుకు కోచ్ గౌతం గంభీర్. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టు చాలా బాగా ఆడింది. మొత్తం టోర్నమెంట్‌లో ఒక్క ప్రత్యర్థి జట్టు కూడా టీమిండియా ముందు నిలబడలేకపోయింది. ఫైనల్‌తో సహా మొత్తం ఐదు మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించింది. టీం ఇండియా తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 6




వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌ను ఓడించింది. గ్రూప్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంది. దీని తర్వాత సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. మొత్తం మీద ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ను భారత్ మూడోసారి గెలుచుకుంది. గతంలో సౌరవ్ గంగూలీ సారథ్యంలో భారత్ 2002 ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ ఆడలేకపోయిన కారణంగా శ్రీలంకతో కలిసి టీమ్ ఇండియా జాయింట్ విజేతగా నిలిచింది. దీని తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని భారత్, ఇంగ్లండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ 2013 టైటిల్‌ను గెలుచుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా శ్రేయాస్ అయ్యర్ నిలిచాడు. ఐదు మ్యాచ్‌ల్లో మొత్తం 243 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి రెండు అర్ధ సెంచరీలు వచ్చాయి. మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి చెరో 8 వికెట్లు తీశారు.

## ఈసారి అనుకున్నది సాధిస్తాం


ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు తమ తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. గతేడాది స్లో ఓవర్ రేటు కారణంగా హార్దిక్‌పై ఒక మ్యాచ్ నిషేధం ఉంది. దీంతో ఈ మ్యాచ్‌కు కెప్టెన్సీ హార్దిక్ పాండ్యా బదులుగా సూర్యకుమార్ యాదవ్ చేస్తాడు. అయితే జట్టులో ముగ్గురు కెప్టెన్లు ఉండటం తనకు అదనపు బలాన్ని ఇచ్చిందని హార్దిక్ స్పష్టం చేశాడు. వివిధ ఫార్మాట్‌లలో కెప్టెన్సీ చేసిన వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకొని అంతిమంగా జట్టును విజేతగా నిలుపుతానని అన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ అడిన అనుభవంతో తన ఈసారి తాను రెట్టింపు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతున్నానని.. అభిమానుల నుంచి కూడా సానుకూల స్పందన కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. అభిమానులు టాస్‌కి వెళ్లినప్పుడు చీర్ చేయాలని.. సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరవాలని.. వాంఖడే స్టేడియంలో ముంబయి రంగులు తప్ప ఇంకేమీ కనిపించవద్దని హార్దిక్ అభిమానులకు పిలుపునిచ్చాడు.



## ఈడెన్ గార్డెన్స్‌లో విరాట్ కోహ్లీ రికార్డు




కింగ్ కోహ్లీ చాలా కాలం తర్వాత ఈ మైదానంలో సందడి చేయడం కనిపిస్తుంది. విరాట్‌కు ఈడెన్ గార్డెన్స్ మైదానం చాలా ఇష్టం. విరాట్ ఖఖ= హోమ్ గ్రౌండ్‌పై అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుండి ప్రారంభం కానుంది. టోర్నమెంట్ మొదటి మ్యాచ్ =జదీ.. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరగనుంది. క్రికెట్ అభిమానులు ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే కింగ్ కోహ్లీ చాలా కాలం తర్వాత ఈ మైదానంలో సందడి చేయడం కనిపిస్తుంది. విరాట్‌కు ఈడెన్ గార్డెన్స్ మైదానం చాలా ఇష్టం. విరాట్ ఖఖ= హోమ్ గ్రౌండ్‌పై అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ మొదటి మ్యాచ్‌లో కోహ్లీ నుండి ఓ మంచి ఇన్నింగ్స్‌ను అభిమానులు ఆశిస్తున్నారు. విరాట్ కోహ్లీ ఈడెన్ గార్డెన్స్‌లో మొత్తం 13 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ 37.10 సగటు, 130 స్ట్రైక్ రేట్‌తో 371 పరుగులు చేశాడు. ఆర్‌సీబీ మాజీ కెప్టెన్ కోల్‌కతా హోమ్ గ్రౌండ్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ కూడా చేశాడు. అయితే కోహ్లీ ఒకసారి సున్నా వద్ద కూడా పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలింగ్ దాడిని విరాట్ సమర్థవంతంగా ఎదుర్కొగలడు. ఈ మైదానంలో కోల్‌కతాపై కోహ్లీ 11 ఇన్నింగ్స్‌ల్లో 346 పరుగులు చేశాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో సందడి చేయడం ద్వారా విరాట్ తన కోల్పోయిన ఫామ్‌ను తిరిగి పొందాడు. కాబట్టి టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లోనే కోహ్లీ తనదైన ఆటతో అభిమానులు అలరించనున్నాడు.



## అద్భుతమైన ప్రాంతం..
## అలా చూసి నిరుత్సాహానికి గురయ్యా: రాజమౌళి

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## చట్ట ప్రకారమే బెట్టింగ్ యాప్‌కి ప్రమోషన్..
## వివరణ ఇచ్చిన విజయ్ దేవరకొండ టీమ్..!



బెట్టింగ్ యాప్స్ కేసు అంశంపై టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది. చట్టం ప్రకారం అనుమతి ఉన్న గేమ్స్‌కి మాత్రమే విజయ్ ప్రచారం చేశారని టీమ్ పేర్కొంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కే విజయ్ ప్రకటనలు చేశారని పేర్కొంది.అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ ప్రచారకర్తగా పని చేశారని తెలిపింది. అనుమతి ఉన్న ఏ23 సంస్థకు విజయ్ ప్రచారకర్తగా పని చేశారని, రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని సుప్రీంకోర్టు పలుసార్లు చెప్పినట్లుగా పేర్కొంది. ఏ 23 సంస్థతో విజయ్ ఒప్పందం గతేడాది ముగిసిందని విజయ్ దేవరకొండ టీమ్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆ సంస్థతో విజయ్‌కి ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న వార్తలో ఎలాంటి నిజం లేదని.. నటుడు ఇల్లీగల్‌గా పని చేస్తున్న ఏ సంస్థకు ప్రచారకర్తగా పనిచేయలేదని వివరణ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లపై పోలీసులు దృష్టి పెట్టారు. ఇప్పటికే 25 మందిపై కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారని.. వాటి కారణంగా యువత తీవ్రంగా నష్టపోతున్నారంటూ మియాపూర్‌కు చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సైతం సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత, రీతూచౌదరి, శ్యామల కేసులు నమోదు చేశారు. ఇందులో విచారణకు హాజరుకావాలంటూ పలువురికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే గురువారం టాలీవుడ్‌కు చెందిన నటీనటులు రాణా దగ్గుబాటి, మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, అనన్య నాగళ్లతో పాటు యాంకర్ శ్రీముఖికి సైతం నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది.



## బ్లాక్ బస్టర్‌కి కేరాఫ్ అడ్రెస్‌గా మారిన నాని..

టాలీవుడ్ హీరో నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు.కష్టాన్ని నమ్ముకొని టాప్ హీరోగా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌తో అతని కెరీర్ మొదలు కాగా ఇప్పుడు టాప్ హీరోలలో ఒకరిగా, సక్సెస్ ఫుల్ నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు నాని. సహజ నటనతో నేచురల్ స్టార్ అనే బిరుదుని కూడా దక్కించుకున్నాడు. ఇక నిర్మాతగా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ అలరిస్తున్నాడు. నాని సినిమాలు సూపర్ హిట్ కాకపోయిన ఫ్లాప్ అయితే కావు. కనీసం ఎబోవ్ యావరేజ్ అయిన నడుస్తుంది. గత కొన్నేళ్లుగా నాని సినీ రంగంలో చేసిన ప్రయోగాలు, తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే అతని టాలెంట్ ఏ పాటిదో అర్థమవుతుంది. ఓ స్టార్ హీరోగా భారీ మార్కెట్ కలిగి ఉండే నాని, మాస్ యాక్షన్ సినిమాలకు పరిమితం కాకుండా, విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. 'దసరా' లాంటి గ్రామీణ యాక్షన్ డ్రామా తీసిన నాని , వెంటనే 'హాయ్ నాన్న' లాంటి హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రం చేశాడు. నిర్మాతగా ఇండస్ట్రీకి కొత్త వారిని పరిచయం చేస్తూ మంచి సక్సెస్‌లు అందుకుంటున్నాడు. 'అ!'తో ప్రశాంత్ వర్మను, 'జర్సీ'తో గౌతమ్ తిన్ననూరిని, 'శ్యామ్ సింగరాయ్'తో రాహుల్ సాంకృత్యాయన్‌ను, 'దసరా'తో శ్రీకాంత్ ఒదెలాను, 'హాయ్ నాన్న'తో షౌర్యువ్ వంటి దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేసిన ఘనత నానిదే. తాజాగా కోర్ట్ అనే సినిమాతో రామ్ జగదీష్ అనే డైరెక్టర్‌ని పరిచయం చేశాడు నాని.అతనిపై నాని పెట్టుకున్న అంచనాలు వమ్ము కాలేదు. సినిమా సూపర్ హిట్ అయింది. గతంలో ఎన్నో కోర్ట్ డ్రామాలు వచ్చాయి కాని నాని నిర్మించిన కోర్ట్ మాత్రం ఎమోషనల్‌గా ప్రేక్షకులని ఎంతగానో కదిలించింది. నాని ప్రత్యేకత ఏమిటంటే, కేవలం తన మార్కెట్‌ను మెయింటైన్ పెంచుకోవడం కాకుండా ఇండస్ట్రీకి కొత్త దర్శకులని పరిచయం చేస్తున్నాడు. 'నాని నమ్మితే ఓ సినిమా హిట్ అవ్వగలదు' , 'నాని వెంట ఉంటే చిన్న సినిమా కూడా బ్లాక్‌బస్టర్' అనే నమ్మకం సినీ ప్రేక్షకులకి వచ్చేసింది. ఇక నాని రానున్న రోజుల్లో ఇంకెంత మంది కొత్త దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేస్తాడో, ఎలాంటి భిన్నమైన కథలని ప్రేక్షకుల ముందుకు తెస్తాడో చూడాలి.

## అద్భుతమైన ప్రాంతం..
## అలా చూసి
## నిరుత్సాహానికి గురయ్యా

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com